## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:55 | volume: 1, Issue:55 | ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు
# తెలిపిన మంత్రి సీతక్క




తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా, సాంప్రదాయ సౌందర్యానికి ప్రతి రూపంగా, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. మన తల్లులు, అక్కాచెల్లెళ్లు భక్తి శ్రద్ధలతో అలంకరించే బతుకమ్మలు కేవలం పూల సమాహారమే కాదు... అవి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సామూహిక జీవన సౌందర్యానికి సజీవ రూపమని పేర్కొన్నారు. బతుకమ్మ పూలతో ప్రకృతిని ఆరాధించడం, గౌరమ్మను సత్కరించడం, సోదరీమణులు కలసి పాడుతూ, ఆడుతూ జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి ప్రత్యేకతను ప్రతిబింబిస్తాయన్నారు. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ప్రత్యేకమైన ఔషధ గుణాలు ఉంటాయని...తిరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మ అని కొనియాడారు. ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటిని సంతోషాలతో నింపాలని, మన తెలంగాణ తల్లికి మరింత కీర్తి చేకూర్చాలని ఆకాంక్షించారు.

# కుమార్తెను హతమార్చిన తండ్రి

సూర్యాపేటలో భార్యపై కోపంతో క్షణికావేశంలో 12 నెలల వయసున్న కుమార్తెను హతమార్చిన తండ్రి .కంటికి రెప్పలా చూసుకోవాల్సిన నాన్నే తన కుమార్తెను కడతేర్చాడు. భార్యపై కోపాన్ని అభం శుభం తెలియని తన 12 నెలల కుమార్తెపై చూపించాడు. ముద్దులొలికే పసి పాపను మద్యం మత్తులో చిదిమేశాడు. క్షణికావేశంలో తన కూతురును నేలకేసి కొట్టి చంపిన ఈ ఘటన సంచలనం సృష్టించింది. భార్యా భర్తలు గొడవ పడుతుండగా గట్టిగా ఏడుస్తున్న చిన్నారిని రెండు కాళ్లు పట్టి నేలకేసి కొట్టడంతో తీవ్రంగా గాయపడిన చిన్నారి అపస్మారక ఒక్కసారిగా స్థితిలోకి వెళ్లింది. కొన ఊపిరితో ఉన్న పాపను తల్లి, ఆమె బంధువులు ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. చికిత్స పొందుతున్న చిన్నారి ఆసుపత్రిలోనే మృతి చెందింది. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రియాంక కాలనీలో చోటుచేసుకుంది.

## ఆనంద్ కరాజ్ చట్టంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశం



సిక్కుల వివాహాల నమోదుపై సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆనంద్ కరాజ్ చట్టం కింద సిక్కు వివాహాలను నమోదు చేయడానికి అవసరమైన నిబంధనలను రూపొందించి.. వాటిని నోటిఫై చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి నాలుగు నెలల గడువును కూడా విధించింది. 2012లో ఈ చట్టం అమలులోకి వచ్చినా.. అనేక రాష్ట్రాలు ఇప్పటికీ సిక్కు వివాహాలను హిందూ వివాహ చట్టం కింద నమోదు చేస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఆనంద్ కరాజ్ వివాహాల నమోదు కోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ప్రతి రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యం అని ధర్మాసనం పేర్కొంది. ఏదైనా రాష్ట్రంలో సిక్కుల జనాభా సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ.. ఈ పని వాయిదా వేయకూడదని స్పష్టం చేసింది. వివాహ ధృవీకరణ పత్రం.. నివాసం, భరణం, వారసత్వం, భీమా, ఏకపత్నీవ్రతానికి సంబంధించిన చట్టపరమైన విషయాలకు చాలా కీలకం అని కోర్టు నొక్కి చెప్పింది. ముఖ్యంగా మహిళలు, పిల్లల చట్టపరమైన హక్కులను కాపాడటానికి ఈ పత్రం చాలా ముఖ్యమని కోర్టు తెలిపింది. ఉత్తరాఖండ్‌కు చెందిన న్యాయవాది అమన్‌జోత్ ఛద్దా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది. సిక్కుల చట్టం కింద వివాహాల నమోదుకు సంబంధించిన నిబంధనలను పలు రాష్ట్రాలు ఇంకా నోటిఫై చేయలేదని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఆనంద్ కరాజ్ చట్టం పార్లమెంట్ ఆమోదించిన కేంద్ర చట్టం అయినప్పటికీ.. రాజ్యాంగంలోని కొన్ని ప్రత్యేక నిబంధనల కారణంగా సిక్కిం, గోవా రాష్ట్రాల్లో దాన్ని అమలు చేయడం లేదు. ఈ రాష్ట్రాలలో చట్టాన్ని అమలు చేయాలంటే.. కేంద్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్‌ను జారీ చేయడం తప్పనిసరి.

# కోర్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తాం

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...



రాష్ట్రంలో న్యాయ వ్యవస్థకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన, న్యాయస్థానాల్లో సిబ్బంది నియామకం వంటి అంశాలపై తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో ముఖ్యంగా కొత్త జిల్లాల్లో కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు అవసరమైన మేరకు సిబ్బంది నియామకాలను చేపట్టాలని జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ సూచించారు. ఈ అంశాలకు సంబంధించి పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ప్రాధాన్యత క్రమంలో వివిధ జిల్లాల్లో కోర్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా సిబ్బందిని నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలో జరిగిన ఈ సమావేశంలో జస్టిస్ సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ శావిలి పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారతదేశం యవరక్తంతో ఉరకలెత్తుతోంది

– జెన్ జెడ్ శక్తిని తక్కువ అంచనా వేయొద్దు...

– ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరిక...





యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మజీద్, ఎవరు ఏం తింటున్నారు? ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధాని మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోదీ గాలికొదిలేశారని విమర్శించారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీపడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని హితవుపలికారు. శనివారం ముంబైలో జరిగిన (జెన్-జీ) సదస్సులో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జెన్-జీ ఆలోచనలు, దేశ యువత ఆకాంక్షలు, ప్రభుత్వాల పాత్ర వంటి అంశాలపై తనదైన శైలిలో అద్భుతంగా ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు. ప్రస్తుత తరం యువత (జెన్-జీ) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కావద్దని కేటీఆర్ సూచించారు. సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలన్నారు. జెన్-జీ శక్తిని తక్కువ అంచనా వేయద్దని పాలకులను హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల అటవీ భూమిని అమ్మాలని ప్రయత్నిస్తే, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అద్భుతంగా పోరాడి ప్రభుత్వ మెడలు వంచిన విషయాన్ని గుర్తుచేశారు. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ భూముల విక్రయాన్ని నిలిపివేసిందన్నారు. ఇదే జెన్-జీ పవర్ అన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కేటీఆర్ సూచించారు. "రాజకీయాలు మీ భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, మీరే ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు?" అని కేటీఆర్ యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందన్నారు కేటీఆర్. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

## తెలంగాణ లో 9 గుర్తింపులేని రాజకీయ పార్టీలు రద్దు





హైదరాబాద్ : తెలంగాణలో 9 రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం రద్దు చేసింది. రాష్ట్రంలో నమోదైన 9 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను రద్దు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. చట్టపరమైన నిబంధనలు పాటించకపోవడంతో డీలిస్టింగ్ చేసినట్లు పేర్కొన్నారు. రద్దయిన పార్టీల్లో ఆల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా బీసీ ఓబీసీ పార్టీ, బీసీ భారత దేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజా పార్టీ, లోక్ సత్తా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి, తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ ఉన్నాయి. ఈ పార్టీలన్నీ నమోదు అయినప్పటికీ గుర్తింపు పొందలేదని, ప్రజాస్వామ్య ప్రతినిధుల చట్టం -1951 ప్రకారం తప్పనిసరి నివేదికలు, లెక్కలు సమర్పించకపోవడంతో ఎన్నికల సంఘం వాటిని రద్దు చేసిందని సుదర్షన్ రెడ్డి వివరించారు. రద్దయిన పార్టీలు ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్%-%మల్కాజిగిరి, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలకు చెందినవే. వీటిలో నాలుగు పార్టీలు హైదరాబాద్‌కు, మరో నాలుగు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు, ఒకటి భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాకు చెందినది. ఈ పార్టీలను రద్దు చేసినట్లుగా జీహెచ్ఎంసీ కమిషనర్ హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారితోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించామని తెలిపారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కాపాడటమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## కాలువను పునరుద్ధరించిన హైడ్రా



మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలంలోని కౌకూరు ప్రాంతంలో వరద ముప్పు తప్పడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కౌకూరు కుంట – నాగిరెడ్డి కుంటల మధ్య అనుసంధాన కాలువను హైడ్రా పునరుద్ధరించి ఈ సమస్యకు పరిష్కారం చూపింది. రెండు కుంటలను కలుపుతూ ఉండే కాలువకు అడ్డంగా ప్రహరీ నిర్మించారని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులతో హైడ్రా క్షేత్ర స్థాయిలో విచారించింది. కాలువకు అడ్డంగా గోడను నిర్మించారని నిర్ధారించుకున్న వెంటనే హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. అంతే కాకుండా.. దాదాపు 25 మీటర్ల మేర కాలువను హైడ్రా పునరుద్ధరించింది. దీంతో కౌకూరుకుంట నీటితో పాటు.. పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వరద సాఫీగా నాగిరెడ్డి కుంటకు చేరింది. రెండు కుంట మధ్యన ఉన్న ఫార్చ్యూన్ టవర్స్‌తో పాటు.. కౌకూరు గ్రామంలోని పలు నివాసాలకు వరద ముప్పు తప్పింది. ఇటీవల వర్షాలు కురిసినా నీరు నిలవలేదని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, హైడ్రాకు అనుకూలంగా నినాదాలు చేశారు. హైడ్రా లాంగ్ లివ్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించి మద్దతు తెలిపారు. రెండు కుంటలను కలుపుతూ సాగే వరద నీటి కాలువకు అడ్డంగా నిర్మించిన ప్రహరీని హైడ్రా తొలగించడంతో ఈ ముప్పు తప్పిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళలకు ఒక్కొక్కరికి
## రెండు బతుకమ్మ చీరలు పంపిణీ




బతుకమ్మ పండుగ సమీపిస్తున్న వేళ మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా 'అక్కా-చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక' పేరిట చేనేత చీరల పంపిణీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ నెల 21వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ సంబురాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం ఒక్కో మహిళకు ఒక చీర కానుకగా ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుత ప్రభుత్వం అందుకు భిన్నంగా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు రెండు చొప్పున ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. మెప్మా ద్వారా నగరపాలక, పురపాలక సంఘాల పరిధిలోని సభ్యుల వివరాలు, డీఆర్డీవో ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాంతాల్లోని సభ్యుల వివరాలు సేకరించాలని పీడీలకు ఆదేశాలు జారీ చేసింది. మెదక్ జిల్లాలోని 21 మండలాల్లో 13,256 సంఘాలు, పురపాలికల్లో 2 వేల గ్రూపులు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా సంఘాల్లోని సభ్యులు కలిపి మొత్తం 1.58 లక్షల వరకు ఉన్నారు. వీరికి 12 రకాల చీరలను పంపిణీ చేయనున్నారు. త్వరలో చీరలు జిల్లాకు చేరే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. మెదక్, చేగుంట, నర్సాపూర్, అల్లాదుర్గంలోని గోదాముల్లో చీరలను నిల్వ ఉంచి, మండలాలు, పట్టణాలకు చేర్చాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గతానికి భిన్నంగా చీరలను తయారు చేయించారని అధికారులు తెలిపారు. డీఆర్డీఓ, మెప్మా సంఘాలకు కలిపి జిల్లాకు త్వరలో చీరలు రానున్నాయని మెప్మా పీడీ హన్మంత్ వెల్లడించారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంపు చేయాలి



**-నిరసన తెలిపిన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు వికలాంగులు...**

**కోహెడ సెప్టెంబర్ 20 మన వార్త,** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ కోహెడ మండల్ కో- కన్వీనర్ మాంకాల రమేష్ బస్వాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాత శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌరవ శ్రీ పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు చేయూత పెన్షన్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన పెన్షన్ పెంపు చేయాలని ఇప్పటివరకు అమలు కాలేదని బస్వాపూర్ గ్రామపంచాయతీ వద్ద నిరసన తెలుపుతూ పంచాయతీ సెక్రెటరీ కి వినతిపత్రం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ వికలాంగులకు 4,000 నుండి 6000 రూపాయలు అలాగే వృద్ధులు వితంతువుల పెన్షన్లను 2000 నుండి 4 వేల ఇతర పెన్షన్ దారులకు సైతం పెంచుతామని హామీ ఇచ్చారని అయితే 22 నెలలు ఇప్పటివరకు ఎలాంటి పెన్షన్ పెంచలేదని వయసు మీద పడి శరీరం సహకరించక అంగవైకల్యంతో బాధపడుతున్న కొత్త పెన్షన్ దార్లు రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడు ఇస్తారో అని ఎదురు చూస్తున్నారని తమకు వస్తాయో రావో అన్న ఆందోళనలో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని పెన్షన్ దారులకు పెన్షన్ పెంచి వారికి వేయాలని లేకుంటే ఈ కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టేది లేదని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంకాల నితిన్, మందలింగం, మాంకాల అమరేందర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుజాత విద్యానికేతన్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు



**హసన్ పర్తి సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల హసన్పర్తి లో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థులు ముఖ్య అతిథులుగా గరిగే కవిత సూపర్డెంట్ అటవీ శాఖ, గౌరవ అతిథులుగా గరిగే సరిత ఎక్సైజ్ డిపార్ట్మెంట్, సూపర్డెంట్ ఆత్మీయ అతిథులుగా కుమారి డాక్టర్ బిట్ల నాగజ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు కవిత మాట్లాడుతూ మన సుజాత విద్యానికేతన్ పాఠశాల చదువుతోపాటు సహా పార్టీ అంశాలపై పర్యావరణ పరిరక్షణపై శిక్షణ ఇస్తుందని ఇలాంటి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ఆలవాలమైన అనేక పండుగలను మన పాఠశాలలో జరుపుకోవడం ఈ బతుకమ్మ పండుగ వేడుకలకు నన్ను ముఖ్యఅతిథిగా పిలవడం గర్వంగా ఉందని విద్యార్థులు చక్కగా చదువుకుని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని పండుగలు నిర్వహించుకోవాలని తల్లిదండ్రులు విద్య నేర్పిన గురువుల పట్ల సర్వదా కృతజ్ఞతగా ఉండాలని తెలిపినారు అంతేకాకుండా మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలన్నీ కూడా ప్రకృతితో మమేముక్తమై ఉన్నాయని మన తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల అతిపెద్ద పండుగ బతుకమ్మ సామాజిక అనుబంధాన్ని పెంచేదిగా ఉంటుందని తొమ్మిది రోజులు మహాలయ అమావాస్య నుండి మొదలుకొని దుర్గాష్టమి వరకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క తీరుగా. బతుకమ్మను రకరకాల పూలతో గోపురం పేర్చి నడుమ పసుపు ముద్దతో గౌరమ్మను చేసి ఆటపాటలతో సంబరంగా జరుపుకునే వేడుక మన బతుకమ్మ పండుగ అని చివరి రోజు సద్దుల బతుకమ్మగా పూజించి చెరువులు కాలువలు నీటి ప్రదేశాలలో ఆడి పాడి ఆరోజు చేసిన పిండి తీపి పదార్థములను వాయనంగా ఒకరికొకరు ఇచ్చుకొని చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుంది. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ ఈ డిజిటల్ యుగంలో కృత్రిమమైన ప్లాస్టిక్ కాగితపు బతుకమ్మలు తో పండుగ నిర్వహించుకోవడం జరుగుతున్నదని ఇది పర్యావరణానికి హాని జరుగుతుందని కాబట్టి మన పాఠశాల పర్యావరణ మిత్ర పాఠశాల కావున విద్యార్థులు అందరూ కూడా ప్రకృతిలో లభించే పూలతోటే బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆ పార్వతీ అమ్మవారి ఆశీస్సులు మీ అందరిపై ఉండాలని తెలిపినారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు అతిథులు ఉపాధ్యాయులు సుమారు 200 బతుకమ్మలతో బతుకమ్మ పాటలతో,కోలాటాలతో పాఠశాల ప్రాంగణంలో ఆడి పాడి సంబరాలు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయులు జూపాక నాగరాజు,ఏ వెంకట్,ది అచ్యుత్ రెడ్డి,పి. వెంకటేశ్వర్లు ఈ. ప్రవీణ్,సిహెచ్ సంధ్య,సుచిత్ర,రాధా, కుమారి, సబిహా,సరిత, ప్రవళిక,దేవిక,గీత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**హసన్ పర్తి సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ఇ -టెక్నో పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ హౌహౌకరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి,పాఠశాల డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయినీలు,విద్యార్థినిలు కలిసి బతుకమ్మలను పేర్చి, పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో,దాండియా నృత్యాలతో సందడిగా జరుపుకున్నారు. అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ శ్రీ చెట్టిరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ కేవలం తెలంగాణ రాష్ట్రంలో జరిగే అతిపెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ దీనిని అశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి మొదలు 9 రోజులపాటు జరుపుకుంటారు. మన పెద్దలు పాటించేటటువంటి సాంప్రదాయ పద్ధతుల వెనుక అనేకమైన శాస్త్ర విజ్ఞానం దాగి ఉంది. ఈ బతుకమ్మ రకరకాల పూలతో తయారుచేసి,తొమ్మిది రోజులు తొమ్మిది నైవేద్యాలతో పూజించి నీటిలో నిమజ్జనం చేయడం వలన వాటిలో ఉండే ఔషధ గుణాలు నీటిని పరిశుభ్రం చేస్తాయని విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మధుకర్, సారంగపాణి, జావిద్ ఖాన్,మురళీకృష్ణ, ప్రశాంత్, శ్రీనివాస్,సాయిల్యాణ్, కళ్యాణి,విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి కొల్లేరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ విభాగ డైరెక్టర్‌గా నియమితులైన ఎం. తిరుమల రావు




**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మన వార్త ప్రతినిధి సెప్టెంబర్ 20 :** తిరుమల్ రావు జిల్లా బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పూలగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బిఎమ్ఎస్ నాయకుడు మాధవ నాయక్, బీజేపీ జిల్లా నాయకుడు తుంపురు శివ తదితరులు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మిక సంక్షేమానికి తిరుమల రావు గారు విశేష కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ఆయన అనుభవం, నిబద్ధత సంస్థకు మరింత మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. అభినందన కార్యక్రమంలో పలువురు బీజేపీ, బిఎమ్ఎస్ నాయకులు, స్థానిక ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను ఘనంగా జరుపుకున్న సెయింట్ జేవియర్ పాఠశాల విద్యార్థులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, (మన వార్తా ప్రతినిధి): సెప్టెంబర్ 20:** తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ బతుకమ్మను సెయింట్ జేవియర్ పాఠశాల విద్యార్థులు ఆనందంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పూలతో అలరారగా, చిన్నారులు సాంప్రదాయ వేషధారణలో బతుకమ్మ చుట్టూ ఆడుతూ పాడుతూ ఆనందించారు. పాఠశాల మేనేజ్మెంట్ రెవరెండ్ ఫాదర్ బాలస్వామి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని, విద్యార్థులు ఈ పండుగలో పాల్గొనడం ద్వారా తమ సంస్కృతిని గౌరవించాలనే భావన పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులందరినీ బతుకమ్మ ఆడటానికి ప్రోత్సహించి, వారి ఉత్సాహాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## బతుకమ్మ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్,విద్యుత్,ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ నరసింహారావు,మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ అడ్వకేట్ గంగాధర్ ను పరామర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20 (మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచకు చెందిన సీనియర్ అడ్వకేట్,కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స అనంతరం పాల్వంచ ఇందిరానగర్ కాలనీలోని గంగాధర్ నివాసానికి లిరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావులితో పాటు కాంగ్రెస్ నాయకులు శనివారం వెళ్లి పరామర్శించారు. ఆయన అనారోగ్య విషయాన్ని చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుటపడిన విషయాలను తెలుసుకున్నారు. గంగాధర్ సంపూర్ణ ఆరోగ్యవంతుడు కావాలని. కొత్వాల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వర్లు సందు ప్రభాకర్,ఎస్కే చాంద్ పాషా, భూక్య గిరిప్రసాద్,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,డిష్ నాగేశ్వరరావు,ఎస్ కే భాష జగన్నాథం. అజిత్,చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా బడిలో బతుకమ్మ....

**-బతుకమ్మ విశిష్టతను వివరించిన ఉపాధ్యాయులు....**

**-బతుకమ్మ ఆటపాటలతో ఉపాధ్యాయులు,విద్యార్థులు....**

**బూర్గంపాడు, మనవార్త:** మొరంపల్లి బంజర స్టెల్లా మెరిస్కూల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు. "అందాల బతుకమ్మ రావే "అంటూ బతుకమ్మకు స్వాగతం పలుకుతూ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, నృత్యాలతో స్కూల్ ప్రాంగణం దద్దరిల్లేలా స్టెప్పులు వేశారు. అనంతరం బతుకమ్మ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరిస్తూ మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ, 2వరోజు అటుకుల బతుకమ్మ, 3వ రోజు 4వరోజు నానబియ్యం బతుకమ్మ, 5వరోజు అట్ల బతుకమ్మ, 6వ రోజు అలిగిన బతుకమ్మ, 7వ రోజు వేపకాయల, 8వరోజు వెన్నముద్దల బతుకమ్మ చివరి రోజు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నట్లు దసరా అంటేనే బతుకమ్మ సంబరాలు, నవరాత్రులు అని ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక తెలంగాణ పండుగగా అవతరించడంతో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రకృతి ప్రసాదాలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకోవడం విశేషం. అదేవిధంగా దసరా సెలవుల్లో విద్యార్థులు బావులు, చెరువులు, వాగులు, కాలువల దగ్గర తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు.



# జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి



**-ప్రభుత్వ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి డాక్టర్ తిరునహరి శేషు బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్...**


**వరంగల్ సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేయాలని అలాగే,ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని,అశోక్ సార్ చేస్తున్న దీక్షకు ప్రభుత్వం స్పందించి వెంటనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అన్నారు.వరంగల్ జిల్లా దేశాయిపేటలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ లక్షలాది నిరుద్యోగులు సంవత్సరాల తరబడి వేచి చూస్తూ గత తెరాస ప్రభుత్వం చేసిన అన్యాయాలను ఎండగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే యువతకు మేలు జరుగుతుందని గ్రహించి ఎన్నో ఆశలు పెట్టుకున్న యువతకు రెండు సంవత్సరాలుగా వస్తున్న ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడం ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంపై అనేకమంది యువకులు దిక్కుతోచక అవస్థలు పడుతున్నారని వారికి భరోసా ఇచ్చి హామీలు అమలు చేయలేని కారణంగా అశోక్ సార్ నిరుద్యోగుల కోసం చేస్తున్న ఆమరణ దీక్ష కు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగాల జాబితా ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డాక్టర్ శేషు అన్నారు.బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ రెండు లక్షల ఖాళీ ఉద్యోగాలు,ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకపోతే వరంగల్ జిల్లాలో కూడా ఆమరణ దీక్షకు పూనుకుంటామని అశోక్ సార్ ఆరోగ్య పరిస్థితి విషమిస్తుందని దీనిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ జేఏసీ బాధ్యులు డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ పాలడుగుల సురేందర్, బీసీ నాయకులు కేదారి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పాఠ్యాంశాలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతం అవుతుంది




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వేపలగడ్డలో విద్యార్థుల అభ్యాస ప్రమాణాలను పెంచేందుకు తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ విద్యానగర్ కొత్తగూడెం (జెడ్‌పి హెచ్ఎస్ సుజాతనగర్ 1969–70 ఎస్సెస్సీ బ్యాచ్) వారు ఒక స్మార్ట్ టీవీని విరాళంగా అందజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో విద్యార్థులు కొత్త పద్ధతుల్లో చదువుకోవాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొమరంపూర్ణమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్పందన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు కొప్పుల శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, చిన్నబోయిన గంగయ్య, బచ్చల కూర శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన బచ్చల కూర శీను అన్నారు: “డిజిటల్ యుగంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అభ్యసించాలి. స్మార్ట్ టీవీ ద్వారా వారికి కొత్త పాఠ్యాంశాలు, ఆడియో–విజువల్ పద్ధతిలో పాఠాలు అందుతాయి. ఇది విద్యార్థులలో చదువుపై ఆసక్తి పెంచడమే కాకుండా, భవిష్యత్తు పోటీ పరీక్షలకు సైతం ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలి. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ విద్యపై చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయం” అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ సిటిజన్ల సేవా భావాన్ని అభినందించారు. పాఠశాలకు అందజేసిన ఈ డిజిటల్ సదుపాయం ద్వారా గ్రామీణ విద్యార్థులు కూడా నగరాల విద్యార్థులతో పోటీగా ముందుకు సాగగలరని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సీనియర్ సిటిజన్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా పాలిటెక్నిక్ కళాశాల లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**పెబ్బేరు.సెప్టెంబర్ 20(మన వార్త ప్రతినిధి)** ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల పెబ్బేర్ ఆధ్వర్యంలో.ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కులీ కుతుబ్ షా పాలిటెక్నిక్ మాజీ ప్రిన్సిపాల్ శ్రీ భాస్కర్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ ఈ కళాశాల నుండి పాలిటెక్నిక్ పట్టా పొందిన పూర్వ విద్యార్థినులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు.మరియు సాఫ్ట్వేర్ రంగాలలో స్థిరపడడం జరిగిందని పేర్కొన్నారు.మీరు కూడా భవిష్యత్తులో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొంది ఈ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే డిప్లమా పూర్తిచేసిన విద్యార్థినులకు పట్టాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జయచంద్ర అధ్యాపకులు.కళాశాల సిబ్బంది, మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జంగారెడ్డిపల్లి ఆలయ భజన మండలికి డొలక్ సమర్పణ



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని జంగారెడ్డిపల్లి శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భక్తి గానానికి వన్నె తెచ్చేలా భజన మండలికి సుమారు పది వేల రూపాయల విలువగల డొలక్ మృదంగం ను ప్రముఖ వైద్యులు డాక్టర్ వెన్నమనేని జగన్ మోహన్ రావు%–%మంజుల దంపతులు శుక్రవారం భక్తి భావంతో అందజేశారు.భజన మండలి సభ్యులు ఈ దాతృత్వాన్ని అభినందిస్తూ దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆలయ అర్చకులు డాక్టర్ దంపతులను ఆశీర్వదిస్తూ,వారి సేవలు స్వామివారి ఆశీస్సులుగా ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు కూడా డాక్టర్ దంపతుల సేవా భావాన్ని ప్రశంసించారు.

## టీం మహేష్ సభ్యులకు టీ షర్ట్స్ అందజేత



**కొడిమ్యాల:సెప్టెంబర్ 20 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** కొడిమ్యాల ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రేపటి నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా టీం కొత్తురి మహేష్ క్రికెట్ టీం సభ్యులకు అల్ ది బెస్ట్ చెబుతూ నూతన టీ షర్ట్స్ ను పంపిణీ చేసిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ గారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి మెరుగైన ఆటతీరు తో ఈ సారి ట్రోఫీ దక్కించుకొని మన టీం కు మరియు మాకు మంచి గౌరవం వుంటుందని ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఆర్గనైజర్స్ కు మరియు అన్ని టీంల సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎప్పుడు ఇలాగే కలిసి మెలసి వుంటూ ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు.

## సుజాతనగర్ పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**న్యూస్ సెప్టెంబర్:20** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడి పాటలు పాడి ఉత్సాహంగా పండుగ వాతావరణం లో నిర్వహించుకున్నారు తీరక్క పూల ను తీసుకువచ్చి బతుకమ్మను పేర్చి మధ్యలో గౌరమ్మను పెట్టి భక్తిశ్రద్ధలతోటి ఆటపాటలతో ఉత్సాహభరితంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ మాట్లాడుతూ సంస్కృతికి సాంప్రదాయాలకు నిలువుటద్దం మన పండుగలని పండుగల ద్వారా విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలు నేర్చుకోవాలని వారు అన్నారు బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణం మొత్తం కూడా బతుకమ్మ సంబరాలతో అంబరాన్ని అంటాయి ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు రెండు హెడ్లైన్ గా వార్త ఇవ్వండి

## పిహెచ్సి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్,డి ఎం హెచ్ ఓ




**హనుమకొండ సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం బోడగుట్ట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు పక్షం రోజులు స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం గురించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోడగుట్ట యందు సమీక్షించడం జరిగినది. ఇప్పటివరకు మహిళలకు ఏ విధమైనటువంటి ఆరోగ్య సమస్యలకు సేవలు అందించారు అడిగి తెలుసుకున్నారు. అక్కడకు వచ్చిన మహిళలతో ఈ ప్రత్యేక వైద్య శిబిరం గురించి ఎలా తెలుసుకున్నారు ఏ విధమైన సమస్యలు ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్నటువంటి ఆరోగ్య సిబ్బందిని కూడా స్వస్త్ నారి స్వశక్తి పరివార్ ఉద్దేశాలను అలాగే అందించాల్సిన సేవలు గురించి,ఏ విధంగా మహిళలను మొబిలైజ్ చేస్తున్నారు ప్రశ్నించారు.గౌరవ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు,దీర్ఘకాలిక వ్యాధులు, టీబి స్క్రీనింగ్,నిర్ధారణ, రక్తహీనత,చెవి ముక్కు గొంతు పరీక్షలు,చర్మ సంబంధ వ్యాధులు,దంత సంబంధ వ్యాధులు,మానసిక సంబంధ వ్యాధులు మొదలైనటువంటి పరీక్షలు చేస్తారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ ఉపయోగించు కొవాలన్నారు.ఫార్మసీ స్టోర్ను సందర్శించి ఏ మందులు అందుబాటులో ఉన్నాయి పరిశీలించారు.ఈ ఔషధీ పోర్టల్ లో నమోదు చేస్తున్న వివరాలను అలాగే స్టాకును పరిశీలించారు.స్వతహాగా గైనకాలజిస్ట్ ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య గైనిక్ సంబంధ ఇబ్బందులతో వచ్చినటువంటి వారిని స్వయంగా పరీక్షించడం జరిగినది.స్పెషలిస్ట్ సేవలు నిర్ధారించిన తేదీలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుతాయని ఆరోగ్య సిబ్బందితోపాటు అంగన్వాడీ టీచర్లు అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ ప్రత్యేక వైద్య శిబిరముల గురించి మహిళలకు తెలియజేయాలనిలజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు.వీరితో పాటుగా బోడగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాధికారి డాక్టర్ సృజన జెరూష,హెల్త్ అసిస్టెంట్లు,సిస్టర్లు,ఫార్మసిస్ట్ ఆరోగ్య కేంద్ర సిబ్బంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్ కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆత్మీయ సత్కారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20 (మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతం నివాసి అభ్యుదయ కవి, రచయిత, గాయకులు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు తూముల శ్రీనివాస్ తన కలం తో అక్షరాలకు పదులు పెడుతూ సమాజ హితం కోసం, సామాన్యుడి చైతన్యం కోసం, ఎన్నో సామాజిక చైతన్య గీతాలను వ్రాసి ఆలపిస్తూ, జాతీయ అంతర్జాతీయ కవి సమ్మేళనం లో పాల్గొంటూ, ప్రపంచ తెలుగు మహాసభలో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్న తూముల శ్రీనివాస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరున ఢిల్లీలో ఏర్పాటు చేసిన దళిత సాహిత్య అకాడమీ జాతీయ పురస్కారం పొందడం అలాగే ,,హరివిల్లు,, వారు నిర్వహించిన జాతీయ కవనవనంలో 200 కవితలు వ్రాసి ,,కవి మిత్ర,, ,,కవి రత్న,, బిరుదులతో ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా సాధికార సమైక్య వారిచే ,,శ్రామిక కవి,,బిరుదును పొందడం అభినందనీయం అంటూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి కురిమిళ్ళ శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపతి శ్రీనివాస రావు లు అభివర్ణించారు,చిరుప్రాయం నుండే కలలపై మక్కువతో ప్రజానాట్యమండలి సిపిఐ ప్రజాసంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ నటుడిగా, గాయకుడిగా, కవిగా, నాయకుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా తనదైన శైలిలో ముద్ర వేసుకుంటూ సమాజ హితం కోసం ఎన్నో పాటలను రాస్తూ పాడుతూ జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందడం అభినందనీయమని సిపిఐ పార్టీలో మంచి గుర్తింపు ఉన్న నాయకుడిగా పలువురి మన్ననలు పొందుతూ ఆల్ ఇండియా రేడియోలో మరెన్నో ప్రదర్శన లిస్తూ దూరదర్శన్ లాంటి టెలివిజన్లో టెలివిజన్ ఆర్టిస్టుగా పనిచేసి 500 పై చిలుకు కవితలు పాటలు రాసి జాతీయ అంతర్జాతీయ ప్రశంసలు అందుకున్న తూముల శ్రీనివాస్ ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తూ అభినందనలతో ఘన సత్కారం రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు పితాని సత్యనారాయణ జిల్లా నాయకులు బండి రాజు గౌడ్, లు తూముల శ్రీనివాస్ నీ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు,

## ఎస్ఆర్ఎం స్కూల్ లో ముందస్తు దసరా పండుగ, బొమ్మల కొలువు



**మన వార్త సెప్టెంబర్ 20 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** కోదాడ పట్టణంలో బాలాజీనగర్ లోని ఎస్ఆర్ఎం స్కూల్ లో ముందస్తు దసరా,బొమ్మల కొలువును స్కూల్ ఛైర్మెన్ కేశనేని శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... హిందూ సంప్రదాయాలను, ఆచారాలను ప్రతిబింబించేలాగ,పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలాగా, నాటి తరానికి నేటి తరానికి గల వ్యత్యాసాలను చూపిస్తూ నెలకొండ వారిచే చెక్కతో తయారుచేసిన బొమ్మల కొలువును ప్రదర్శించామని వారన్నారు.అలాగే విద్యార్థులు చేత బతుకమ్మలను తయారు చేపించి ఆటపాటలతో దసరా ఉత్సవాలను ప్రారంభించామని,అలాగే ప్రకృతి నుంచి వచ్చే బతుకమ్మ పువ్వులు ఆకులలో ఉండే ఔషధ గుణాలను సైతం విద్యార్థులకు వివరించామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.1600 మంది విద్యార్థులతో అత్యున్నతమైన విద్యతోపాటు,విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని కలిగే విధంగా ఎస్ఆర్ఎం స్కూల్ ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలిపారు.



## వల్లంపట్ల కేరళ మోడల్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 20 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలోని కేరళ మోడల్ స్కూల్‌లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు పూలతో బతుకమ్మను పేర్చి,మధ్యలో గౌరమ్మను ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో ఆటపాటల మధ్య ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీరాముల శ్రీధర్ మాట్లాడుతూ “మన పండుగలు సంస్కృతి,సాంప్రదాయాలకు నిలువుటద్దం. బతుకమ్మల వంటి వేడుకల ద్వారా విద్యార్థులు సాంప్రదాయాలను నేర్చుకోవాలి.. అని పేర్కొన్నారు. బతుకమ్మ పాటలతో స్కూల్ ప్రాంగణం అంతా సందడితో మార్మోగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి హై స్కూల్లో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు



**పెబ్బేరు. సెప్టెంబర్ 20 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరుశ్రీ కృష్ణవేణి హై స్కూల్ నందు ముందస్తుగా బతుకమ్మ పండుగను విద్యార్థులు చాలా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ అధ్యక్షతన కార్యక్రమ ముఖ్య అతిథిగాపాల్గొని తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే సాంప్రదాయమైన చాలా పెద్ద బతుకమ్మ పండుగని పండుగ విశిష్టత గురించి బతుకమ్మ ఒక్కొక్కరోజు ప్రత్యేకత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి తరగతి నుంచి ఒక్కొక్క బతుకమ్మను తయారుచేసి బతుకమ్మ పాటలకి పెబ్బేరు సుభాష్ చంద్రబోస్ చౌరస్తా యందు నృత్యాలను చేసి అందరిని అలరించడం జరిగింది. అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమాలకు తరగతి ఉపాధ్యాయులు. హరీష్. అనిల్ రామకృష్ణ గౌడ్. ఫరూక్ .మానస ప్రవళిక. శశికళ నిర్మల. నాహిత్ మహాలక్ష్మి. స్వాతి. జ్యోతి. అనూష తదితరులు. ఉపాధ్యాయ ఉపాధ్యాయులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే,కలెక్టర్



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 20 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగాన్ని కోరారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఇల్లంతకుంట మండలంలోని నరేడిపల్లి, తాళ్లపల్లి,ముస్కానిపేట,సిరికొండ గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వెంటనే రోడ్ల మరమ్మతు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కోరగా,కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సత్వరమే మరమ్మత్తు పనులు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆయా రోడ్ల మరమ్మత్తు పనులకు సంబంధించి అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిరికొండ గ్రామంలో అసైన్డ్ భూములను 45 మంది ఎస్సీలకు నివేశన స్థలాలుగా కేటాయిస్తే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పగా,అందుకు కలెక్టర్ అంగీకరించారు. ఈ పర్యటనలో ఇల్లంతకుంట మండల తహసీల్దార్ ఫారుఖ్,ఎంపీడీవో శశికళ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య యాదవ్,పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్,పసుల వెంకటి,కోలాపురి అంతగిరి,రజనీకాంత్,వీరేశం,వెంకటరెడ్డి,తీగల పుష్పలత, జ్యోతి,మామిడి రాజు,నేరెళ్ల విజయగౌడ్,అమర్ తదితరులు పాల్గొన్నారు.

## వాణి నికేతన్ హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 20,(మన వార్త ప్రతినిధి)** పూలను పూజించే పండుగ అయిన బతుకమ్మ సంబరాలు ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ఘనంగా జరిగాయి. బతుకమ్మ బ్లూమ్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులు,తల్లులు ఇంటి వద్ద నుండి బతుకమ్మలను తీర్చుకొని వచ్చారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచి లయబద్ధంగా పాడుతూ ఉత్సాహంగా గడిపారు. అనంతారం గ్రామ సమీపంలోని బిక్క వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనిధి ల తోపాటు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంరక్షణ కై వీధి కుక్కల పట్టివేత



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పలు వార్డులలో వీధి కుక్కల పట్టివేత చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే 23వ వార్డులో గత కొన్ని రోజుల నుండి విపరీతమైన వీధి కుక్కలు స్వైర విహారం చేయడం వల్ల వార్డులోని పాఠశాల విద్యార్థులను , వయోవృద్ధులను చిన్నారులను మహిళలను కరవడం వల్ల చాలామందికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం రోజు భువనగిరి పురపాలక సంఘం సిబ్బందితో వీధి కుక్కలను పట్టించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ పట్టణంలోని వీధి కుక్కలు విపరీతంగా ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా అమాయకుపై , విద్యార్థులపై వయోవృద్ధులపై చిన్నపిల్లలపై ఎగబడి కరవడంతో ఎంతోమంది గాయాలయ్యాయి. మున్సిపల్ కమిషనర్ రామలింగం కి వీధి కుక్కల సమస్యలపై తెలియ పరచిన వెంటనే వారు ప్రత్యేక చొరవతో పలు వార్డులో విచ్చల విడిగా తిరుగుతున్న వీధి కుక్కలను పట్టుకోవడం జరిగింది. వీధి కుక్కలు ప్రజల నివసిస్తున్న ప్రాంతాలలో సంచరించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వార్డుల ప్రజల పక్షాన ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## ఆర్టిఐ యాక్ట్ 2025 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఎస్. గాయత్రి ఎంపిక



**-ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని గాయత్రి హామీ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకి చెందిన మహిళా నాయకురాలు ఎస్. గాయత్రి, ఆర్టిఐ యాక్ట్ 2025 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీ (రిజిస్టర్ నం: 609-2023) రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా (స్టేట్ వైస్ ప్రెసిడెంట్) ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంలో ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ “ప్రజా సమస్యల పరిష్కారానికి, సమాజంలో పారదర్శకత కోసం, సాధారణ ప్రజలకు ఆర్టిఐ చట్టం ద్వారా అందుతున్న న్యాయపరమైన రక్షణను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తాను. భవిష్యత్తులో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాను” అని అన్నారు. ఇంకా ఆమె మాట్లాడుతూ “నాపై విశ్వాసం ఉంచి నన్ను రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ పదవి నన్ను మరింత బాధ్యతతో ముందుకు నడిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నేను రుణపడి ఉంటాను. వారి ఆశలకనుగుణంగా పనిచేస్తాను” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు, ఆర్టిఐ యాక్ట్ 2025 లీగల్ ప్రొటెక్షన్ సొసైటీ సభ్యులు, ఆమెకు అభినందనలు తెలిపారు.

## పేదల సంక్షేమానికే పెద్దపీట :ఎమ్మెల్యే కవ్వంపల్లి..



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 20 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికే పెద్దపీట వేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం ఇల్లంతకుంట మండల పరిషత్ సమావేశ మందిరంలో 19 మందికి కళ్యాణలక్ష్మి%-%షాదీ ముబారక్ చెక్కులు, 51 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలకు మేలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లు భారంగా కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా త్వరితగతిన ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు 19 విడతల్లో చెక్కులు పంపిణీ చేశామని, తాజా విడతలో ఇల్లంతకుంట మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు 15.28 లక్షల రూపాయలు మంజూరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫారుఖ్, ఎంపీడీవో శశికళ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య యాదవ్,పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్,పసుల వెంకటి,కోలపూరి అంతగిరి,రజనీకాంత్,వీరేశం,వెంకటరెడ్డి,తీగల పుష్పలత,జ్యోతి,మామిడి రాజు,నేరెళ్ల విజయ్ గౌడ్,అమర్,యశ్వడ తిరుపతి,గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లాలో హైకోర్టు న్యాయమూర్తి పర్యటన..



**-పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన రాష్ట్ర హైకోర్టు జస్టిస్ కే. శరత్..**

**-జిల్లాలో పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తుల సమీక్ష సమావేశం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం న్యాయమూర్తి , యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ కె. శరత్ శనివారం రోజు జిల్లాలోని న్యాయ మూర్తులతో సమావేశాన్ని నిర్వహించి పెండింగు కేసుల పరిష్కారం తదితర విషయాలపై తగు సూచనలు చేశారు. అలాగే నూతన జిల్లా కోర్టుల నిర్మాణానికై కేటాయించిన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు , డి.సి. పి అక్షాంశ్ యాదవ్ , హైకోర్టు న్యాయమూర్తిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. హైకోర్టు న్యాయ మూర్తితో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయ రాజు , మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి ముక్తిదా , న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత , రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత , భువనగిరి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్ , ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్ . అజయ్ కుమార్ , చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి , భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి , రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష , యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్‌పేట అంగన్వాడి కేంద్రంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 20 (మన వార్త ప్రతినిధి)**

ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో టీచర్ దర్శనాల స్వప్న ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. తీరొక్క పూలతో మహిళలు,చిన్నారులు కలిసి బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ ఆయా కి షోకాజ్ నోటీసులు జారీ



**-అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక స్థానిక చేసిన కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అంగన్వాడీ టీచర్ కు , ఆయా కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను కోరిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు. శనివారం రోజు భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడి లో టీచర్ , ఆయా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్. ఇద్దరకి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## సెయింట్ మేరీస్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**గజ్వేల్ సెప్టెంబర్ 20 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ఎస్ ఎస్ సి మరియు సి బి ఎస్ ఇ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులను ధరించి తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ పండుగను తంగేడు పువ్వులు, తెల్లటి గునుగు పువ్వులు, ఆకులు పళ్లెంలో పెట్టి పువ్వులను ఒక్కొక్కటిగా వలయాకారంగా రంగులు మార్చుకుంటూ బతుకమ్మను పేర్చి పైన పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి అగరత్తులతో అలంకరించి పూజించిన తర్వాత ప్రిన్సిపల్స్ రాయప్ప, మరియు విజయపాల్ రెడ్డి తీసుకువెళ్లి మైదానం మధ్యలో పెట్టి చుట్టూ తిరుగుతూ గౌరీదేవిని కీర్తిస్తూ చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ ఘనంగా నిర్వహిస్తూ నీటి ప్రవాహంలో నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాయప్ప మాట్లాడుతూ భగవంతుడిని పూజించే పూలతో బతుకమ్మలను పేర్చడం తెలంగాణ సంస్కృతి చాలా గొప్పదని భూస్వాములు, పెత్తందారుల నవాబుల కాలంలో గ్రామీణ ప్రాంత మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవని వారి ఆకృత్యాలకు నలిగిపోయేవారని వాటిని తలుచుకుంటూ పూలను పేర్చి బతుకమ్మ బతుకు అంటూ దీవిస్తూ పాటలు పాడే వారిని బొడ్డెమ్మతో ప్రారంభమై ఎంగిలిపూల బతుకమ్మ అని తొమ్మిది రోజులు ఆడిన తర్వాత చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ రోజు మహిళలు కుటుంబ సభ్యులు తెలంగాణ సాంప్రదాయ వస్త్రాలను ధరించి కుటుంబ సభ్యులు బతుకమ్మను ఊరి చివరలో ఉన్న నీటి ప్రవాహంలో నిమజ్జనం చేసి వారు తెచ్చిన ఫలహారాలను ఇచ్చినమ్మ వాయనం పుచ్చుకుంటి నమ్మ వాయనం అని సంబోధిస్తూ ఆనందోత్సవాల మధ్య తమ ఇండ్లకు పాటలు పాడుతూ వస్తారని తెలుపుతూ విద్యార్థులకు పాఠశాలలో అన్ని పండుగలను నిర్వహిస్తూ వాటి యొక్క ప్రత్యేకత పండగ యొక్క విశిష్టతను విద్యార్థులు తెలుసుకోవడం కోసం నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని తెలుపుతూ గౌరవ తల్లిదండ్రులకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బతుకమ్మ , దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ ప్రిన్సిపల్ విజయ పాల్ రెడ్డి , ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో ఎగ్జిబిషన్ కు తరలి వెళ్లిన ఫోటోగ్రాఫర్లు



**మన వార్త సెప్టెంబర్ 20(కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** హైదరాబాదులోని గచ్చిబౌలి దగ్గరలో గల నర్సింగీ ఓం కన్వెన్షన్ లో జరుగుతున్న ప్రపంచ స్థాయి ఫోటో ఎక్స్పో ఎగ్జిబిషన్ కు కోదాడ నుండి ఫోటోగ్రాఫర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండవ రోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్,అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాపత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి కోదాడ ఫోటోగ్రాఫర్ ఎస్ఎస్ శ్రీనివాస్ ఎగ్జిబిషన్ లో వివిధ స్టాల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకొని వృత్తిపరంగా నైపుణ్యాన్ని పెంచుకొని ముందుకు సాగాలని కోరారు.

## త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయదారులకు పనిముట్లు అందజేత




**గజ్వేల్ సెప్టెంబర్ 20** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం, కిష్టంపేట గ్రామంలో త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ బాలరాజ్ భారతి దంపతుల ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, భారతీయ వరి పరిశోధన సంస్థ, వ్యవసాయ , రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సౌజన్యంతో దాదాపు 100 మంది ఎస్సీ రైతులకు స్ప్రే మిషన్లు, మట్టి పరీక్ష కిట్టు అందజేశారు, ఈ సందర్భంగా త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ బాలరాజ్ భారతి దంపతులు మాట్లాడుతూ, రైతు బాగుంటే దేశం బాగుంటుంది అని, రైతు సంక్షేమం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అండగా నిలిచే చక్కటి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి, మాట్లాడుతూ సేవ పక్వాడ ఉత్సవాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను నెరవేర్చడంలో పేద రైతులకు సహాయం చేయడానికి త్రినేత్ర ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుడిక్యాల రాములు, బిజెపి మహిళా నాయకురాలు స్వరూప,నాయకులు సత్యం, గిరీష్ రెడ్డి,రఘువీరారెడ్డి,స్థానిక నాయకులు,వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



**గజ్వేల్ సెప్టెంబర్ 20 మన వార్త** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లింగంపల్లి దామోదర్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణలో పూల తో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆడపడుచులు ఆడుకునే బతుకమ్మ పాటలతో జరుపుకునే పండుగ బతుకమ్మ పండగ అని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలు, విద్యార్థినీ విద్యార్థులతో బతుకమ్మను పేర్చి ఘనంగా పాఠశాలలో బతుకమ్మ దసరా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మ, సునీత, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నెట్వర్క్ హాస్పిటల్ల సమ్మె విరమణ...



**-ఫలించిన ఎమ్మెల్యే నాయిని కృషి..**

**హనుమకొండ సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి):** గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన ఆరోగ్య శ్రీ సేవలు,నేటి నుంచి మళ్లీ ప్రారంభమయ్యాయి. ప్రైవేట్ నెట్వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలు చేపట్టిన సమ్మెను విరమించడం ద్వారా,వేలాది మంది పేద రోగులకు మళ్లీ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరిణామానికి ప్రధాన కారకుడిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాత్ర కీలకంగా నిలిచింది. ప్రభుత్వానికి, హాస్పిటల్స్ యాజమాన్యాలకు వారధిగా నాయిని. ఆరోగ్య శ్రీ బకాయిలు,విధానాలపై ఏర్పడిన విభేదాలతో, ప్రైవేట్ నెట్వర్క్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయగా,ఆ కొరత తీవ్రంగా ప్రజలను వేధించింది. ఈ సమయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మూడు రోజులుగా నిరంతరం కృషి చేస్తూ, ప్రభుత్వానికి మరియు హాస్పిటల్స్ యాజమాన్యానికి మధ్య వారధిగా వ్యవహరించారు. వారు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాల రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రత్యక్షంగా చర్చలు జరిపారు. వైద్యుల సమస్యలు, ఆసుపత్రుల ఆందోళనలు మనస్ఫూర్తిగా వినిపించారు. అలాగే,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తో నేరుగా చర్చలు జరిపి,ఫోన్ ద్వారా అనేక సమన్వయాలు చేసి, సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి స్పష్టతనిచ్చారు. ఆరోగ్య శ్రీ సేవలు తిరిగి ప్రారంభం ఈ చర్చల అనంతరం,నెట్వర్క్ హాస్పిటల్స్ సమ్మె విరమించేందుకు సిద్ధమయ్యాయి. నేటి నుంచి అన్ని ఆరోగ్య శ్రీ గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో మళ్లీ ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇది రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పేద,మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి...



**-గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఆరా...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరిశీలించిన జిల్లా కలెక్టర్. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మంజూరీ అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పనులు జరుగు తున్నాయా , ఇంకా నిర్మాణపు పనులు ప్రారంభించకుండా ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు అయిన రాచకొండ పాండు ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం పూర్తి అయినంత వరకు బిల్లులు పడ్డాయని అడిగారు. స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయింది కదా ఫోటో హౌసింగ్ ఏఈ వచ్చి ఫోటో తీసారా అని లబ్ధిదారున్ని అడిగి తెలుసు కున్నారు. లబ్ధిదారుడైన రాచకొండ పాండు మాట్లాడుతూ నేను గత 10 సంవత్సరాలుగా ఇంటి కోసం ఎదురుచూశాను , గత ప్రభుత్వం ఇళ్లు వస్తుంద అని ఆశించిన రాలేదని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీలతో సంబంధం లేకుండా నేను అర్హుడని అని నాకు ఇల్లు మంజూరు చేశారు. ఇప్పటి వరకు ఇళ్లు అయినంత వరకు కూడా నాకు 2 దశల్లో బిల్లులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చింతలపల్లిలో వికలాంగులు, వృద్ధులు, వితంతువుల నిరసన



**-ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ, కో -ఇన్చార్జ్ బొంకూరి కార్తీక్ మాదిగ ఆదేశాల మేరకు...**

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 20 ( మన వార్త ప్రతినిధి )** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంతో పాటు దామెర,వల్బాపూర్ కోతుల నడుమ,గోపాల్పూర్, కేశవాపూర్,తిమ్మాపూర్,బావుపేట తదితర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇంచార్జ్ అడ్డురి అనిల్ మాదిగ, కో - ఇన్చార్జ్ బొంకూరి కార్తీక్ మాదిగ ఆదేశాల మేరకు శనివారం రోజున వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ కార్యాలయముల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామ కార్యదర్శిలకు వినతిపత్రం సమర్పించారు. ప్రజా ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలో పాల్గొన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపాధ్యక్షుడు శనిగరపు వంశీ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రతినెల ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు గడియారం మోగినట్లు జీతాలు పడుతున్నా పేదల కష్టాలు మాత్రం పట్టించుకోవడంలేదు అని తీవ్రస్థాయిలో విమర్శించారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు తమ ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ హామీలను విశ్వసించి ఓటు వేశారు. కానీ ఇప్పటి వరకు ఆశలన్నీ నిరాశలుగానే మారాయి అని పేర్కొన్నారు వెంటనే వికలాంగులకు రూ. 6000, వితంతువులు, గీతకార్మికులు, ఇతర పెన్షన్ దారులకు రూ. 4000, పూర్తిగా కండరాల కోల్పోయిన వారికి రూ. 15000 పెన్షన్లు అమలు చేయాలి. లేనిపక్షంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో వికలాంగులు, వృద్ధులు, వితంతువులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారు అని హెచ్చరించారు. నిరసనలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ రోజువారీ జీవనానికి పెన్షన్ చాలా అవసరం అని కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో, మాకు హామీగా ఇచ్చిన పెన్షన్లు అమలు చేయకపోవడం మాకు బతుకుదెరువు లేకుండా చేస్తుందని పెన్షన్ కోసం ఎదురుచూస్తూ రోజులు గడుపుతున్నాం అని వేదన వ్యక్తం చేశారు. గ్రామంలలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పాల్గొన్న ఈ నిరసనలో పంచాయితీ కార్యాలయం వినతిపత్రం అందుకున్న గ్రామ కార్యదర్శి దీనిని పైస్థాయి అధికారులకు చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు వితంతులు వికలాంగులు తదితర పింఛన్దారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెంట్ పీటర్స్. టాలెంట్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**గజ్వేల్ సెప్టెంబర్ 20, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తూప్రాన్ రోడ్లో గల సెంట్ పీటర్స్. టాలెంట్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ ఫీలిక్స్ రజిని కరస్పాండెంట్ సేవియర్ పాల్గొన్నారు తెలంగాణ అంటే బతుకమ్మ అంటే తెలంగాణ అని ఇంత మంచి సంస్కృతిని ప్రకృతి పండుగను మనమంతా పరిరక్షించుకుందాం అని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు బతుకమ్మలను అందంగా పేర్చి ఆటల పాటలతో జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలను పూజించే ప్రత్యేక పండుగ ఇది ప్రపంచంలోనే విశిష్టమైన పండుగని తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగినాయి

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్??అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. కులం,మతం,బీద, గొప్ప అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్క మహిళ కలిసి మెలిసి ఆడుకునే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు. దేవుడిని రోజు పూలతో పూజిస్తామని,దేవుడిని పూజించే పూలనే పూజించే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. ఆడపిల్లల మనసుకు దగ్గరగా ఉండే పండగ బతుకమ్మ అని ఈ రోజు కళాశాలలో విద్యార్థునులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎంపీ వెల్లడించారు. విద్యార్థులు కన్న కలలు, సాధించాలనే పట్టుదలతో ముందుకు వెళితే అది మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. మన ఓరుగల్లు మహిళల ధైర్య సాహసాలకు తెగువకు నిలయమని అన్నారు. రాణి రుద్రమదేవి,సమ్మక్క సారక్క, చాకలి ఐలమ్మల వారసులుగా మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేయాలని అప్పుడే విజయం వారి సొంతం అవుతుందని అన్నారు. మన వరంగల్ జిల్లాలో ప్రజా ప్రతినిధులు,అధికారుల్లో మహిళలు ఎక్కువగా ఉంటారని తెలిపారు. మీ భవిష్యత్ మీ చేతిల్లోనే ఉందని,కృషి పట్టుదలతో చదివి మీ కుటుంబానికి, సమాజానికి దేశానికి గర్వకరణం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ రామచంద్రం, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## దసరా సెలవులు ప్రారంభం ఊళ్ల బాట పట్టిన విద్యార్థులు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 20 ( టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం ) మన వార్త ప్రతినిధి** నేడు భద్రాచలం గురుకుల పాఠశాల విద్యార్థినులు, రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా పాఠశాలలకు అధికారిక సెలవులను ప్రకటించడంతో పిల్లలు సంతోషంగా తమ స్వగ్రామాలకు బయలుదేరుతున్నారు. విద్యాసంవత్సరం మధ్యలో వచ్చే ఈ దీర్ఘవిరామం విద్యార్థులకు ఊరటనిచ్చింది. మూడు వారాలపాటు తరగతులకు హాజరైన తర్వాత దసరా విరామం రావడంతో విద్యార్థులు హాయిగా ఊరుకు చేరుకోవటానికి సిద్ధమయ్యారు. గ్రామాల్లో తల్లిదండ్రులు, బంధువుల కలయికతో పాటు పండుగ సందడిని ఆస్వాదించేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. పాఠశాల యాజమాన్యాలు కూడా విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి సూచనలు జారీచేసి, సెలవుల అనంతరం నిర్ణీత తేదీన తిరిగి హాజరు కావాలని తెలియజేశాయి.

## అంబులెన్స్ తనిఖీ చేసిన జిల్లా అధికారి రవికుమార్...



**నిజాంపేట సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండలానికి సంబంధించిన అంబులెన్స్ ను శనివారం జిల్లా అధికారి రవికుమార్,ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అంబులెన్స్ కు సంబంధించి రికార్డుల ను మందులను పరిశీలించారు. జిల్లాలో వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువ అవుతున్నాయని అంబులెన్స్ నిర్వాహకులు అప్రమత్తం గా వుండాలని ప్రమాదంలో యాక్సిడెంట్ కేసులు పట్ల అంబులెన్స్ సిబ్బంధి పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వామి,సురేష్, ఉన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు...



**నిజాంపేట సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ ఆడపడుచుల ఆరాధ్య దైవమైనటువంటి బతుకమ్మ పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మహిళలు గాంధీ కచేరి వద్దకు చేరుకొని బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంబరాలను జరుపుకున్నారు. మహిళలు సాంప్రదాయ పద్ధతులతో బతుకమ్మ పండుగ వేడుకలను జరుపుకుంటామని మహిళా సోదరీమణులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలుతాజా మాజీ ఎంపిటిసి లహరి, వినోద, జ్యోతి, వర్ష, ప్రియాంక, సుజాత, స్వప్న, లావణ్య కవిత,లక్ష్మి,శోభ, తదితరులు ఉన్నారు.

## శ్రీనివాసుడికి శోభాయ మానంగా వసంతోత్సవ సేవ



**-జల నారాయణుడికి నక్షత్ర హారతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి** కలియుగ ప్రత్యక్ష దైవమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం రోజున ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు వలు కార్యక్రమాలను ఘనంగా చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణలు , ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణ్ స్వామి తెలిపారు. శ్రీ అష్టలక్ష్మి మండపం లో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మండపంలో ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో భక్తులు గోవింద నామాలను పఠిస్తూ మంగళ వాయిద్యాల నడుమ ఊరేగిస్తూ ఆలయానికి విచ్చేసిన భక్తులు , ఆలయ నిర్వాహకులు తిరువీధి ఉత్సవ సేవను కనుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా స్వర్ణగిరి ఆలయ ప్రాంగణంలో కొలువుతీరిన శ్రీ జల నారాయణ స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్ స్వామి ఆలయ అర్చక స్వాములు నక్షత్ర హారతులను సమర్పించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## భద్రాచల శ్రీరాములోరి సేవలో ప్రముఖులు



**-భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దర్శన సందడి...**

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 20 ( టి ఎన్ ఎన్ సుబ్రహ్మణ్యం )** మన వార్త ప్రతినిధి. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో వారంతం కావడం వలన ప్రముఖులు, భక్తులు దర్శనానికి మరింతగా స్వామివారి దర్శనానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ రోజు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి సేవలో తెలంగాణ రాష్ట్ర హై జడ్జి నగేష్ భీమపాక, విశ్రాంత ఐ.ఏ.ఎస్. అధికారి ఐ. వి. సుబ్బారావు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బొబ్బిలి శాశన సభ్యులు రంగారావు పాల్గొన్నారు.

## ఆర్టీజన్ల ముందస్తు అరెస్టులు...



**నిజాంపేట సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల కేంద్రంలో శనివారం విద్యుత్ ఆర్టీజనులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో ఆర్టిజన్ల జేఏసీ ఏర్పాటు కు బయలుదేరుతున్న తరుణంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఆర్టిజన్ల సమిష్టి కృషితో జేఏసీ ఏర్పాటు చేసుకుంటామని వారి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్లు తిరుపతి,దేవరాజ్,బాలయ్య, ఉన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

**నిజాంపేట సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కట్టప్రభాకర్ సోదరుడు కట్ట శ్రీనివాస్(55) గుండెపోటుతో మరణించడం జరిగింది. అలాగే నిజాంపేటకు చెందిన బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్,ల తండ్రి మహమ్మద్ షాబుద్దీన్ (90) గుండెపోటుతో మరణించగా ఇరువురి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, హాజరై పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇరువురి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే లీలా గ్రూప్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్, మాజీ జెడ్పీటిసి పంజా విజయ్ కుమార్, హాజరై వారి కుటుంబ సభ్యులను పరమర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## భద్రాచలంలో లయన్స్ క్లబ్ సమావేశం



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 20 ( టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం ) :** భద్రాచలం హరిత హోటల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, డిస్ట్రిక్ట్ 320 ఆధ్వర్యంలో శనివారం సమావేశం భవ్యంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల ముఖ్య అతిథిగా హాజరై సభ్యులకు మార్గదర్శక సూచనలు చేశారు. సమావేశంలో ప్రసంగించిన ఆయన లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు సమాజాభివృద్ధికి ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో క్లబ్ సభ్యులు మరిన్ని సేవా ప్రాజెక్టులను చేపట్టి ప్రజలకు ఉపయోగపడాలని సూచించారు. క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సిద్ధారెడ్డి, రామారావు, యోగి సూర్యనారాయణ, గాదె మాధవరెడ్డి, కురిచేటి శ్రీనివాస్, సిద్దులు, పల్లింటి దేశప్ప, పరిమి సోమశేఖర్, చావా లక్ష్మి నారాయణ, హరిచంద్ర నాయక్, రామలింగేశ్వరరావు, వెంకటచారి, ఉమాశంకర్ నాయుడు, నరసింహాచారి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**మన వార్త సెప్టెంబర్ 20 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోదాడ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ ఉమర్ విద్యార్థులకు సూచించారు. శనివారం కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నాయక్ ఎలా సదస్సులు ఆయన పాల్గొని మాట్లాడారు.. బాల్య వివాహాలు,ఫోక్స్ యాక్ట్,లీగల్ సర్వీస్ యాక్ట్ లో గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.

## ట్రినిటీ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు




**మన వార్త సెప్టెంబర్ 20 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి )** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ముందస్తుగా మునగాల మండల కేంద్రంలోని ట్రినిటీ హై స్కూల్ లో విద్యార్థినులు, ఉపాధ్యాయుడు ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలు, ఆనందోత్సవాల మధ్య జరిగిన ఈ వేడుకలు పాఠశాలల్లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ సందర్భంగా విద్యార్థులు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పేర్చి,సాంప్రదాయ తెలంగాణ దుస్తులైన లంగావోణి, చీరలు ధరించి పండుగ శోభను తీసుకొచ్చారు. పాఠశాల ఆవరణలలో బతుకమ్మ పాటలతో,నృత్యాలతో మారుమోగాయి. విద్యార్థులు గుండ్రంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ సంప్రదాయ బతుకమ్మ ఆటను ప్రదర్శించారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ కోలాటం పాటలు,బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వనజ జాకబ్ రాజ్ మాట్లాడుతూ..దేశంలో ఏ రాష్ట్రంలో లేని పువ్వుల పండుగా కేవలం తెలంగాణలో మాత్రమే ఉందని, తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో దేవతలను కొలిచే ప్రత్యేక సంస్కృతి తెలంగాణ ఆడపడచుల గొప్పతనమన్నారు. ప్రకృతి తో ముడిపడి ఉన్న గొప్ప సంస్కృతి కేవలం తెలంగాణ లోనే ఉందన్నారు.

### త్వరలో ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు : పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ




**జగిత్యాల, సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి సాకేత)** రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు మరియు విశ్రాంత ఉద్యోగులకు త్వరలోనే హెల్త్ కార్డులు రాబోతున్నాయని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్రావు ,యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల జగిత్యాలలో పని చేయుచున్న కె శ్రీలత స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం ) ఉద్యోగ విరమణ సందర్భంగా ... హెల్త్ కార్డుల విషయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని ఉద్యోగ ఉపాధ్యాయులు కొంత కాంట్రిబ్యూట్ చేస్తే ప్రభుత్వం కూడా అంతే ఇచ్చి హెల్త్ కార్డులు ఇచ్చేందుకు మంత్రుల సబ్ కమిటీ హామీ ఇచ్చిందని అన్నారు హెల్త్ కార్డుల తొ 3. 5 లక్షల మందికి మేలు జరుగుతుందని వివరించారు. హెల్త్ కార్డులతో కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స పొందవచ్చని, హెల్త్ కార్డులు గురుకుల మరియు ఆదర్శ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఈ స్కీమ్ వర్తిస్తుందని,అనంతరం శ్రీలత గారిని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ చాంద్ ,పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రజిత, మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యా దేవి, పద్మ ,సంజీవరెడ్డి ,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు



**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండిగారి మహేందర్ మాదిగ...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 20:మన వార్త ప్రతినిధి** మొయినాబాద్‌జి మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అని కొండిగారి మహేందర్ మాదిగ పేర్కొన్నారు. మహేందర్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు పెంచుతాం అని హామీ ఇచ్చి మాట తప్పింది అని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పలు గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం: మంత్రి వివేక్



**కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 21 (మన ప్రతినిధి):** హైదరాబాద్ రవీంద్రభారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన 10వ రాష్ట్ర మహాసభలో కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని, జర్నలిస్టుల కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వెన్నెల గద్దర్ మాట్లాడుతూ, జర్నలిస్టుల పాత్ర సమాజంలో కీలకమని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే కలం యోధులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి వివేక్ జర్నలిస్టులకు బ్యాగులు అందజేశారు. జాతీయ అధ్యక్షుడు కాశపోగు జాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ మరియు కమిటీ సభ్యులు కలిసి ముఖ్య అతిథులను శాలువా, మెమెంటోలతో సన్మానించారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులందరినీ శాలువాలతో సత్కరించి, మెమెంటోలు, సర్టిఫికెట్లు, బ్యాగులు అందజేశారు. కళాకారుల ఆటపాటలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మేడి రమణ, డాక్టర్ పిడమర్తి రవి, దరువు ఎల్లన్న, నాయకుడు ప్రసాద్, సలహాదారు కృష్ణారెడ్డి, ఏబిసీసీ నాయకుడు కేతూరి వెంకటేష్, ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, జగత్ ప్రకాష్, యాదగిరి, కర్రోళ్ల అన్నమ్మ, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, సీనియర్ జర్నలిస్టు వార్త రాములుతో పాటు వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గురువన్న పేట ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు




**గజ్వేల్ సెప్టెంబర్ 20** సిద్ధిపేట జిల్లా కొమరవెల్లి మండలం గురువన్న పెట ప్రభుత్వ పాఠశాల లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు,రమేష్, ఇందిర,గిరిబాబు, చంద్ర రెడ్డి, చారి,బిక్షపతి,మల్లికార్జున్,శ్రీకాంత్,నవీన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి..



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 2( మన వార్త ప్రతినిధి)** చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని సూరారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది స్థానిక ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం సూరారం గ్రామానికి చెందిన బిబిపేట రమేష్ ( 32 )గ్రామ శివారులోని రెడ్డి చెరువులో స్నానం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడని అక్కడి నుండి వెళుతున్న రైతులు గమనించి కుటుంబ సభ్యులకు తెలిపారు, మృతుడు రమేష్ కు భార్య లక్ష్మితో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు, మృతుని భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు.

## బొల్లారం బజార్ రైల్వే ట్రాక్‌పై ఘోర ప్రమాదం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 20 మనవార్త** :బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ సమీపంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది.రైలు పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను వేగంగా దూసుకొచ్చిన రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.మృతులు 1. కొండగల కార్తీక్ 19 కూలీ వృత్తి, తండ్రి దివంగత కృష్ణ, నివాసం: కారా?నా. 2.తంగుటూరి మల్లికార్జున 20 కూలీ వృత్తి తండ్రి దివంగత రమేశ్, నివాసం: శ్రీనివాస గార్డెన్, చిరంజీవి అపార్ట్‌మెంట్స్ వెనుక,వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్. తీవ్రంగా గాయపడిన మరో యువకుడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## వికలాంగుల పెన్షన్ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తాం: కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, సెప్టెంబర్ 20 మనవార్త:** వికలాంగుల పెన్షన్ సమస్యపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ తెలిపారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో ఈ అంశాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. విహెచ్పిఎస్, ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వినతిపత్రాల సమర్పణ కార్యక్రమంలో భాగంగా, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వినయ్, ఎంజెఎఫ్ నాయకుడు మనోహర్, పెన్షన్ దారులు కలిసి జిహెచ్ఎంసి మల్కాజిగిరి కార్యాలయం వద్ద కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు వికలాంగులకు చేయూత పెన్షన్ పెంచుతామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అయితే వరదలు,రైతులకు యూరియా కొరత, కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల తాత్కాలికంగా కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. అయినా వికలాంగుల సమస్యల పరిష్కారానికి మేము కట్టుబడి ఉన్నాం. త్వరలోనే హనుమంతరావు సహకారంతో ముఖ్యమంత్రిని కలిసి ఈ అంశాన్ని ప్రస్తావిస్తాం” అని తెలిపారు. స్థానిక వికలాంగుల పెన్షన్ దారులు తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మంజీరా విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



**రామాయంపేట సెప్టెంబర్ 20( మన వార్తా ప్రతినిధి)** స్థానిక మంజీరా విద్యాలయంలో నేడు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మను విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలు విరబూసే కాలంలో జలవనరులు పొంగిపొరలే సమయంలో జరుపుకునే ఈ, పండుగలో ఆడపిల్లలు పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తయారుచేసి. ఉత్సవం సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో తులసి కోట, శివలింగం, దుర్గాస్వరూపిణి వంటి వివిధ ఆకృతుల్లో బతుకమ్మలను పేర్చారు. ఆ తరువాత కోలాటాలు ఆడి, బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు దుర్గామాత చిత్రాలను గీసి భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. బతుకమ్మ తొమ్మిది రోజుల పండుగలో తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, చివరి రోజు సద్దుల బతుకమ్మను జరుపుకుంటారని ఉపాధ్యాయులు వివరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల గొప్పతనాన్ని తెలియజేయడమే లక్ష్యమని పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, వాసవి, మౌనిక, సౌమ్య, సుస్మిత, అనిల్, శ్రీశైలం, శ్రీనిత తదితరులు పాల్గొన్నారు.

## నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టంపై అవగాహన శిక్షణ భద్రాద్రి కొత్తగూడెం కోర్టులో ఘనంగా నిర్వహణ



**–సుంకర రాజేంద్రప్రసాద్ బోధనబీ న్యాయవాదులు నిరంతర అధ్యయనం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సందేశం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 20 (మన వార్త ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టంపై అవగాహన శిక్షణ శనివారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్లో ఘనంగా నిర్వహించబడింది. శిక్షణకు సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ బోధకుడిగా వ్యవహరించారు. ఆయన మ్యాండేటరీ నోటీసుల ప్రాముఖ్యత, కేసు గెలుపులో కృషి, ఉన్నత న్యాయస్థానాల తీర్పుల విశ్లేషణల పై అవగాహన కల్పించారు. క్రమం మరియు సందేశాలు:కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రారంభించి, “న్యాయవాదులు నిరంతరం అధ్యయనం చేయాలి, అప్పుడే కేసుల్లో విజయం సాధించగలరు” అని హితవచనం తెలిపారు. ప్రధాన అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ పాల్గొని యూనియన్ మరియు చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. హాజరైన వారు:ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కిరణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, ఫస్ట్ మరియు సెకండ్ అదనపు జ్యుడిషియల్ మెజిస్ట్రేట్లు కే. సాయి శ్రీ, బి. రవికుమార్ తదితరులు హాజరయ్యారు. కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు, దమ్మపేట ప్రాంతాల న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మరియు సహకారం:యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు జే. శివరాం ప్రసాద్, జిల్లా కమిటీ అధ్యక్షులు ఎం.వి. ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కే. పురుషోత్తం రావు, ఇతర కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కోర్టు కమిటీ ఉపాధ్యక్షులు తెల్లబోయిన రమేష్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## బతుకమ్మ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక : డీఈఓ రమేష్ కుమార్



**కల్వకుర్తి. సెప్టెంబర్ 21 మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసి లయబద్ధంగా బతుకమ్మను సాంప్రదాయ పద్ధతిలో ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ హాజరైనారు. డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూబతుకమ్మ పండుగ అనేది తెలంగాణలో ముఖ్యమైన పండుగ అని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండగ అని, మహిళలు పూలతో జరుపుకునే ప్రత్యేకమైనటువంటి దేశంలోనే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని డిఇఓ రమేష్ కుమార్ తెలియజేశారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు డీఈవో ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యస్ ఫాతిమా రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాంటిసోరి ప్రైమ్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**మన వార్త సెప్టెంబర్ 20(కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** మాంటిసోరి ప్రైమ్ స్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బతుకమ్మ అంటే పూల పండగ అని అన్నారు. దేశంలోనే పువ్వులను దేవతలుగా కొలిచే సంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉన్నది అన్నారు. ప్రతి పువ్వులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని అన్నారు. బతుకమ్మ పండుగ అందరిలో వెలుగు నింపాలని కోరుకున్నారు. బతుకమ్మ పండుగ పువ్వుల పండుగని పూల జాతర అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించినారు.

## కార్యనిర్వహణ అధికారి పర్ణశాల ఆలయ ప్రసాదం స్కీం పనులు పరిశీలన



**దుమ్ముగూడెం, సెప్టెంబర్ 20 ( టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం ) మన వార్త ప్రతినిధి.** కార్యనిర్వాహణాధికారి ఈరోజు శనివారం, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి అనుబంధ ఆలయాన్ని సందర్శించారు. పర్ణశాల ఆలయంలో అమలులోనున్న ప్రసాదం స్కీమ్ పై ఆయన ప్రత్యక్షంగా పర్యవేక్షణ నిర్వహించారు. పని తీరును పరిశీలించిన అనంతరం సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు సమగ్ర సేవలు అందే విధంగా మరింత శ్రద్ధ వహించాలని అధికారులు పేర్కొన్నారు.

## వివిధ పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**శ్రీరంగాపురం సెప్టెంబర్ 20 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండలంలో వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే పూలతో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మలను పేర్చి, బొడ్డెమ్మలు కోలాటాలతో విద్యార్థులు సంబరంగా నృత్యాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పువ్వులనే దైవంగా భావించి పూజించే పండగ బతుకమ్మ పండుగ అని,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ తలమానికంగా ఉందని వారు తెలిపారు. అలాగే శ్రీరంగాపూర్ మండలం కేంద్రంలో ప్రాథమిక పాఠశాల,గాయత్రి విద్యాలయం, ఆదర్శ విద్యాలయం పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## అలరించిన విద్యార్థినుల బతుకమ్మ ఆటపాటలు..



**చిన్న శంకరం పేటసెప్టెంబర్ 20( మన వార్తా ప్రతినిధి)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతకమ్మ పండగను మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, చిన్న శంకరం మండల కేంద్రంతోపాటు సూరారం,గజగట్లపల్లి, అగ్రహారం, గ్రామాల్లోని పాఠశాలల్లో శనివారం విద్యార్థినీలు పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలు బతుకమ్మ సంబరాలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు, సంబరాలలో ఎంఈఓ పుష్ప వేణి పాల్గొని మాట్లాడుతూ గౌరీదేవిని గౌరమ్మగా బతుకమ్మ రూపంలో ప్రత్యక్ష దైవంగా కొలుస్తారని తెలంగాణలోని ఆయా ప్రాంతాల ఆచారాల ప్రకారం 9 రోజులు వరకు జరిగే ఈ పండగ గ్రామాలలో సందడిగా పల్లె పట్టణాల్లో ఆడపడుచులు ఆనంద ఉత్సవాల మధ్య ఆటపాటలతో జరుపుకునే పండగనే బతుకమ్మ పండుగ అని అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆయ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## షాకింగ్ లుక్‌లో దర్శనమిచ్చిన
# టాలీవుడ్ హీరో శర్వానంద్




టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ 'ఐదో తారీఖు' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత విభిన్న పాత్రలు ఎంచుకుంటూ ఫుల్ పాపులారిటీ దక్కించుకున్నాడు. పలు బ్లాక్ బస్టర్ హిట్స్ సాధించిన ఆయన కొద్ది కాలం ఇండస్ట్రీకి దూరం అయ్యాడు. ఈక్రమంలోనే రక్షిత అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. ఇక వీరికి ఓ కూతురు కూడా పుట్టింది. ఆ తర్వాత 'ఒకే ఒక జీవితం' చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశాడు. ఇక ఆ తర్వాత వచ్చిన 'మనమే' అంతగా మెప్పించలేకపోయింది. ప్రస్తుతం శర్వానంద్ 'నారి నారి నడుమ మురారి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో పాటు 'శర్వా-36' చిత్రంలోనూ నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే.. తాజాగా, ట్విట్టర్ ద్వారా శర్వానంద్ కొన్ని ఫోటోలను షేర్ చేశాడు. ఇక ఇందులో చాలా బక్కగా కనిపించడంతో అంతా ఆయనకు ఏమైనా అనారోగ్య సమస్యలు వచ్చాయా? మానసిక వేదనకు గురవుతున్నాడా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది కాలంగా శర్వానంద్, రక్షిత దూరంగా ఉంటున్నట్లు పలు వార్తలు వైరల్ అవుతూ సోషల్ మీడియాను షేక్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనప్పటికీ దూరం అయ్యారని పలు పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈక్రమంలోనే శర్వా అలాంటి ఫోటోలు పెట్టడంతో భార్య దూరం అయిందని బాధపడుతూ అలా సన్నగా అయ్యాడని అంటున్నారు.

# శ్రద్ధాకపూర్..షాకింగ్ పోస్ట్ వైరల్...



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్దా కపూర్ అందరికీ సుపరిచితమే. ఆమె గత ఏడాది 'స్త్రీ-2' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ సాధించింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'స్త్రీ-3' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇక శ్రద్దా పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. ఈ అమ్మడు గత కొద్ది కాలంగా ప్రముఖ స్క్రిప్ట్ రైటర్ రాహుల్ మోడీతో డేటింగ్ చేస్తున్నట్లు ఎన్నో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆమె కూడా పలు పోస్టులు షేర్ చేయడంతో డేటింగ్ వార్తలకు బలం చేకూరినట్లు అయింది. అంతేకాకుండా పలు ఈవెంట్లకు జంటగా హాజరవుతూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు.వీరి డేటింగ్‌కు సంబంధించి ఏదో ఒక న్యూస్ వస్తూనే ఉంటుంది. కానీ వీరు మాత్రం అధికారికంగా ప్రకటించడం లేదు. తాజాగా, శ్రద్దా కపూర్ ఓ పోస్ట్ ద్వారా రిలేషన్‌షిప్‌పై క్లారిటీ ఇచ్చింది. మీ కోపాన్ని, చిరాకును భరించే వ్యక్తి మీ లైఫ్‌లో ఎవరు అంటూ క్యాప్షన్ పెట్టింది. అంతేకాకుండా రాహుల్‌ను ట్యాగ్ చేసింది. దీంతో అంతా కాబోయే భర్త తన కోపాన్ని, చిరాకును కంట్రోల్ చేసే వ్యక్తి అని చెప్పకనే చెప్పిందని అంటున్నారు. ఈ పోస్ట్ క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో అది చూసిన వారు కొందరు రిలేషన్‌షిప్‌ను కన్ఫార్మ్ చేసిందని చర్చించుకుంటుంటే.. మరికొందరు అప్పుడే కంగాట్స్ చెబుతున్నారు.

# నాకు గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నప్పుడు..



కునికా సదానంద్ .. ఒకప్పుడు తన నటన, ర్యాప్ సాంగ్స్‌తో బాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. నెగెటివ్ క్యారెక్టర్స్‌తోనూ మెప్పించి వావ్ అనిపించింది. ఆ తర్వాత కెరీర్ పీక్స్‌లో ఉన్న టైమ్‌లోనే సింగర్ కుమార్ సనుతో లివ్ ఇన్ రిలేషన్ పెట్టుకున్నట్లు చెప్పింది. 27ఏళ్ల వయసులో తను ఈ పని చేసినట్లు రీసెంట్ ఇంటర్వ్యూస్‌లో తెలిపింది. కుమార్ సను తన భార్యతో విడిపోయాక.. షూటింగ్ జరుతున్న సమయంలో ఆత్మహత్యకు యత్నించాడని.. ఆయనకు ఆ సమయంలో ఎమోషనల్‌గా మద్దతిచ్చానని.. తర్వాత అది లివ్ ఇన్‌గా మారిందని తెలిపింది. కానీ తాను ఈ రిలేషన్ విషయంలో సీరియస్‌గా ఉంటే.. సింగర్ మాత్రం తనను మోసం చేశాడని, మరో అమ్మాయితో ఎఫైర్ పెట్టుకున్నాడని చెప్పింది. ఆ తర్వాత అతని మోహం కూడా చూడాలనిపించలేదని బాధపడింది. ప్రస్తుతం హిందీ బిగ్ బాస్ 19లో కంటెస్టెంట్‌గా ఉన్న ఆమె క్యారెక్టర్ గురించి తోటి ఇంటి సభ్యులు కామెంట్స్ చేయడంతో వీకెండ్ కా వార్‌లో తన తల్లి గొప్పతనం గురించి చెప్పుకొచ్చాడు కొడుకు అయాన్. కొడుకులను కాపాడుకునేందుకు తల్లిగా ఆమె పడిన కష్టాల గురించి వివరించాడు. ఆ తర్వాత ఓ ఇంటర్వ్యూలో ఆమె క్యారెక్టర్ గురించి ప్రశ్నించగా.. ఈ వయసులో నాకు గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నప్పుడు.. తన తల్లి యుక్తవయసులో ఉన్నప్పుడు బాయ్ ఫ్రెండ్స్ ఉంటే తప్పేంటని ప్రశ్నించాడు. యుక్తవయసులో ఇదంతా సహజమని సపోర్ట్ చేశాడు.

# కాంతార మౌనాన్ని
## ఏ కోణంలో చూడాలి



అక్టోబర్ 2 విడుదల కాబోతున్న కాంతార చాప్టర్ 1 ది లెజెండ్ చేతిలో ఇంకో పన్నెండు రోజులు మాత్రమే ఉన్నా ప్రమోషన్లు ఊపందుకోకపోవడం పట్ల అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పోనీ వాయిదా ఏమైనా ఉందా అంటే ఆ డౌట్ అక్కర్లేదనేలా ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ మొదలైపోయాయి. కర్ణాటకలో టికెట్ రేట్లను గరిష్టంగా 200 రూపాయలకు పరిమితం చేయడం గురించి కోర్టుకు వెళ్లిన హొంబాలే ఫిలిమ్స్ అక్కడి ఫిలిం ఛాంబర్ నుంచి వ్యతిరేకతను ఎదురుకోవడం ఊహించని పరిణామం. ఆన్ లైన్ వేదికగా శాండల్ వుడ్ ఫ్యాన్స్ ఇలా న్యాయస్థానాన్ని ఆశ్రయించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వచ్చే వారం వెల్లడి కాబోతున్న తీర్పు కనక అనుకూలంగా రాకపోతే కాంతార నిర్మాతలు ఏం చేస్తారనేది పెద్ద సస్పెన్స్ గా మారింది. నిర్మాతకం హీరో రిషబ్ శెట్టికి ఇదంతా పట్టించుకునే టైం లేదు. చివరి దశ పనుల్లో చాలా బిజీగా ఉన్నాడు. ప్రత్యేకంగా పబ్లిసిటీ చేయకపోయినా తన సినిమా ఖచ్చితంగా భారీ ఓపెనింగ్స్ తీసుకొస్తుందనే నమ్మకం తన సన్నిహితుల దగ్గర వ్యక్తం చేస్తున్నాడట. తల మీద విపరీతమైన హైప్ ఉన్న ఓజిని పెట్టుకుని కాంతార ఇంత నిమ్మళంగా ఉండటం అంతుచిక్కని విషయం. మొదటి భాగానికి ప్రచారం చేయకపోయినా పర్వాలేదు కానీ ఇప్పుడీ సీక్వెల్ కి హడావిడి చేయడం చాలా అవసరం. ట్రైలర్ ని సోమవారం రిలీజ్ చేస్తున్నారు కాబట్టి అది ఎలా ఉందనే దాని మీద హైప్ ఆధారపడి ఉంటుంది. తెలుగు రాష్ట్రాల హక్కులకు వంద కోట్ల దాకా డిమాండ్ చేశారనే టాక్ వచ్చింది. ఇప్పుడది డెబ్భై కోట్ల దగ్గర క్లోజ్ అవ్వొచ్చని ఇన్ సైడ్ టాక్. మైత్రి హక్కులు తీసుకున్నా ఎంత మొత్తమనేది అఫీషియల్ గా బయటికి రాలేదు.

# దుబాయ్ వేదికగా హైఓల్టేజ్ మ్యాచ్




ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా దుమ్మురేపుతోంది. లీగ్ దశలో మూడింటికి మూడు మ్యాచ్‌లు గెలిచింది. శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో పసి కూన ఒమన్‌ను ఓడించింది.ఈ మ్యాచ్‌కు ముందే సూపర్-4 బెర్త్‌ను దక్కించుకున్న టీమిండియా..ఈ గేమ్‌ను ప్రాక్టీస్‌కు ఉపయోగించుకుంది. సూపర్-4 దశలో టీమిండియా తమ తొలి పోరులో దాయాదీ పాకిస్థాన్‌తో తలపడనుంది.ఆదివారం దుబాయ్ వేదికగా ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. లీగ్ దశలో పాకిస్థాన్‌ను చిత్తు చేసిన టీమిండియా రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. మరోవైపు భారత్ చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో పాకిస్థాన్ ఉంది. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా భారత్‌కు పాకిస్థాన్ గట్టి పోటీ ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.ఈ మ్యాచ్‌కు టీమిండియా తమ కాంబినేషన్‌లో మార్పులు చేయనుంది. ఒమన్‌తో నామమాత్రపు మ్యాచ్‌లో తమ విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చిన టీమిండియా.. తిరిగి అదే జట్టును కొనసాగించనుంది. వరుణ్ చక్రవర్తీ, జస్‌ప్రీత్ బుమ్రా స్థానాల్లో తుది జట్టులోకి వచ్చిన అర్ష్‌దీప్ సింగ్, నితీష్ రాణాపై వేటు పడనుంది. వారిస్థానాల్లో బుమ్రా, వరుణ్ చక్రవర్తీ తిరిగి జట్టులోకి రానున్నారు. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ ఒమన్‌పై పెద్దగా ప్రభావం చూపలేదు. మిగతా జట్టులో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. అయితే ఒమన్‌తో మ్యాచ్‌లో క్యాచ్ పడుతూ అక్షర్ పటేల్ గాయపడ్డాడు. అతని తలకు గాయమవ్వడంతో మ్యాచ్ మధ్యలోనే అతను మైదానాన్ని వీడాడు. ఒకవేళ అతను ఫిట్‌గా లేకుంటే రింకూ సింగ్ లేదా అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడు. శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా కొనసాగనుండగా.. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజూ శాంసన్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యాలు మిడిలార్డర్‌లో ఆడనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్‌తో పాటు వరుణ్ చక్రవర్తీ కొనసాగనున్నారు. బుమ్రా ఒక్కడే స్పెషలిస్ట్ పేసర్‌గా బరిలోకి దిగనుండగా.. అతనికి హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేలు అండగా నిలవనున్నారు.

# టీ20ల్లో 100 వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా అర్ష్‌దీప్



భారత యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో 100 వికెట్లు పడగొట్టిన తొలి భారత బౌలర్‌గా అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆసియా కప్ 2025లో భాగంగా నిన్న ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అర్ష్‌దీప్ ఈ చారిత్రక మైలురాయిని అందుకున్నాడు.మ్యాచ్ 20వ ఓవర్లో ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లాను ఔట్ చేయడం ద్వారా అర్ష్‌దీప్ సింగ్ తన వందో వికెట్‌ను పూర్తి చేసుకున్నాడు. దీంతో పొట్టి ఫార్మాట్‌లో ఈ ఘనత సాధించిన మొట్టమొదటి భారత బౌలర్‌గా రికార్డులకెక్కాడు. ఇప్పటికే టీ20ల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్న అర్ష్‌దీప్, ఇప్పుడు వంద వికెట్ల క్లబ్‌లో చేరి తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకున్నాడు. 2022లో ఇంగ్లండ్‌పై సౌతాంప్టన్‌లో అరంగేట్రం చేసిన అర్ష్‌దీప్, తన తొలి మ్యాచ్‌లోనే 18 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి అందరి దృష్టిని ఆకర్షించాడు. అప్పటి నుంచి నిలకడగా రాణిస్తూ టీమిండియాలో కీలక బౌలర్‌గా మారాడు. ఈ ఫార్మాట్‌లో కేవలం 64 మ్యాచ్‌ల్లోనే 18.30 సగటుతో 100 వికెట్లు పడగొట్టడం విశేషం. అమెరికాపై 9 పరుగులకు 4 వికెట్లు తీయడం అతని కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన.కాగా, ఈ ఆసియా కప్‌లో ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌లకు అర్ష్‌దీప్ దూరంగా ఉన్నాడు. జట్టు యాజమాన్యం ప్రధాన పేసర్‌గా జస్‌ప్రీత్ బుమ్రాకు మాత్రమే అవకాశం ఇవ్వడంతో అతనికి తుది జట్టులో చోటు దక్కలేదు. అయితే, ఒమన్‌తో మ్యాచ్‌లో లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు

# ఇంగ్లండ్‌లో ఆడనప్పుడు చాలా నేర్చుకున్నా:



ఆసియా కప్‌లో టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ చెలరేగి ఆడుతున్నాడు. భారత్ ఆడిన తొలి రెండు మ్యాచుల్లో తనే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు కూడా. అలాంటి ప్లేయర్‌ను ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీసులో ఒక్క మ్యాచ్ కూడా ఆడించకపోవడం ఫ్యాన్స్‌కు ఆశ్చర్యం కలిగించింది. దీనిపై తాజాగా కుల్దీప్ నోరు విప్పాడు. ఇంగ్లండ్ టెస్టు సిరీసు సమయంలో తనకు కోచ్ గౌతం గంభీర్ ఇచ్చిన మెసేజ్ ఏంటో వెల్లడించాడు. బ్యాటింగ్ చేయగలిగే స్పిన్నర్లకు అవకాశాలు ఎక్కువగా దక్కుతున్న సమయంలో కూడా తను స్పెషలిస్టు బౌలర్‌గానే ఆడతానని కుల్దీప్ స్పష్టంచేశాడు. బ్యాటింగ్ కాంబినేషన్స్ వల్ల తను ఆడలేకపోయానని, ఈ విషయంలో గౌతం గంభీర్ చాలా సూటిగా ఉన్న విషయం చెప్పేశాడని వెల్లడించాడు. అయితే తన స్కిల్స్ గురించో, బ్యాటింగ్ గురించో ఎప్పుడూ చర్చ రాలేదన్నాడు. అయితే మ్యాచ్‌లో ఆడని సమయంలో కూడా తాను ఎంతో నేర్చుకున్నానని, దాని వల్ల తను మరింత మెరుగైన ఆటగాడిగా మారానని చెప్పాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# వెంకటాపురంలో రక్తదాన శిబిరం



**-సేవా పక్షం కార్యక్రమాల్లో భాగంగా...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 20 మనవార్త:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సెప్టెంబర్ 17 నుండి మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న "సేవా పక్షం" కార్యక్రమాల్లో భాగంగా, అల్వాల్ 135 డివిజన్ వెంకటాపురం, కనాజిగూడ పెట్రోల్ పంప్ సమీపంలో రక్తదాన శిబిరం, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీజేపీ నాయకులు చింతల మణిక్య రెడ్డి మెడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి, భాను ప్రసాద్ మాజీ బీజేవైఎం అధ్యక్షుడు , శ్రీధర్ రెడ్డి, మురళి, ఎం.పీ. సింగ్, రవికిరణ్, సంజయ్, సుజాత, శివ అభిషేక్, మైపాల్ రెడ్డి, సూర్య, రామకృష్ణ, జ్ఞానేశ్వర్, రాజేశ్వర్, శేఖర్, శ్రీధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రక్తదానానికి మంచి స్పందన లభించింది. స్థానికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

# మెడిసిన్ లో మెరిసిన కల్వకుర్తి ఆణిముత్యం లక్ష్మీ మేఘన



**కల్వకుర్తి. సెప్టెంబర్ 20. మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణానికి చెందిన పోలా లక్ష్మి మేఘన ఇటీవల విడుదలైన నీట్ పరీక్షలో 123 క్యాటగిరి తో 1207 ర్యాంకు సాధించింది. పరీక్షలో సత్తా చాటింది. నిన్న నిర్వహించిన మెడికల్ కౌన్సిలింగ్ లో వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి ఉత్తమ ప్రతిభ చాటుకుంది. కల్వకుర్తి పట్టణానికి చెందిన పోలా శ్రీధర్ లావణ్య దంపతుల కుమార్తె లక్ష్మీ మేఘన. తమ కుమార్తె ఎం.బి.బి.ఎస్. సీటు సాధించడంతో తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. లక్ష్మీ మేఘనను కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో పాటు పలువురు అభినందించారు.

# రద్దీ ప్రాంతాలలో తనిఖీలు చేపట్టిన బాంబుస్క్వాడ్, డాగు, స్క్వాడ్ బృందం



**చిన్న శంకరంపేటసెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి మండల కేంద్రంలోని హోటల్లో దుర్గామాత మండపాల వద్ద, రద్దీగా ఉండే ప్రదేశాలలో, బాంబు స్క్వాడ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్, బృందాలచే తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా ఎస్సై నారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని రద్దీ ప్రాంతాలతో పాటు హోటల్లో దుర్గామాత మండపాల వద్ద తనిఖీలు చేపట్టడం జరిగిందని ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన మండల ప్రజలకు సూచించారు, ఎక్కడైనా అనుమానత వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు మండలంలోని రద్దీ ప్రాంతాలలో బాంబు స్క్వాడ్, నార్కోటిక్ డాగ్ స్క్వెడ్, బృందాలతో తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తోపాటు బాంబు స్క్వాడ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందం ఎండి ఫస్ యుద్దీన్, దుర్గాప్రసాద్, శ్రవణ్ కుమార్, స్థానిక కానిస్టేబుల్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతన్నలకు మనోధైర్యాన్ని కల్పించిన ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి. సెప్టెంబర్ 20. మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండల కేంద్రంలో జంగారెడ్డి పల్లి గ్రామంలోఆర్.ఆర్. ఆర్. రోడ్డు అలైన్మెంట్ లో బలహీన వర్గాల రైతులు మరియు సన్న చిన్న కారురైతులు పొలాలు కోల్పోతున్నారు అని తెలుసుకొని, ఎవరైతే రైతులు ఆందోళనకుగురవుతున్నారోబాధపడుతున్నారు. ఆ రైతుల పొలాల దగ్గరికి వెళ్లి పరిశీలించి వాళ్లకి మనోధైర్యాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మండల మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి పల్లి రాంపూర్ చంద్రధన ఖానాపూర్ గౌరుపల్లి భూములు కోల్పోతున్న రైతులతోపాటుతలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్. సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్. సర్పంచులు లక్ష్మణ్ నాయక్. లలిత. జ్యోతియ అశోక్ గౌడ్. వివిధ గ్రామాల వార్డ్ మెంబర్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అతిథి రెసిడెన్సీ సమస్యలపై ఈటల రాజేందర్ పర్యటన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 20 మన వార్త** :మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ 135 డివిజన్‌లోని అతిథి రెసిడెన్సీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని రోడ్లు, పారిశుద్ధ్య సమస్యలు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ అంశాలపై స్థానికులతో పాటు బీజేపీ నాయకులతో చర్చించారు. కాలనీ ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ రోడ్ల దుర్భర పరిస్థితులు, పారిశుద్ధ్య లోపాలు వంటి అంశాలను ఈటల రాజేందర్ కి తెలియజేశారు. ప్రజల సమస్యలను గమనించిన ఎంపీ వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పండుగ సీజన్‌లో సైబర్ మోసాలకు బలి కాకండి...




**-ఎస్సై సిరిసిల్ల అశోక్ అప్రమత్తం ఉండాలని హెచ్చరిక...**

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 20 (మనవార్త ప్రతినిధి):** పండుగ సీజన్‌లో ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ శనివారం మండల ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సందర్భాల్లో సైబర్ నేరగాళ్లు ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడతారని, మీషో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి యాప్‌ల పేర్లతో నకిలీ లింకులు పంపి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న నేపథ్యంలో అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయరాదని, కొత్త నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌లో ఓటిపిలు చెప్పకూడదని సూచించారు. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కి ఫిర్యాదు చేసి, సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత గ్రామాలకు, బంధువుల ఇళ్లకు వెళ్తున్న వారు దొంగల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇళ్లలో విలువైన వస్తువులు వదిలిపెట్టకూడదని చెప్పారు. ముఖ్యంగా బతుకమ్మ నిమజ్జనం సమయంలో కుంటలు, చెరువులు, వాగుల వద్ద జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై అశోక్ సూచించారు.

# మల్లికార్జున్ నగర్ కాలనీలో త్రాగునీటి పైప్‌లైన్ పనుల పరిశీలన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 20 మన వార్త :**మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ మరియు సోషల్ యాక్టివిస్ట్ తుడిమెల్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈరోజు కౌకూరు లోని మల్లికార్జున్ నగర్ కాలనీ ఫేజ్-2లో జరుగుతున్న త్రాగునీటి పైప్‌లైన్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పరిశీలనలో కాంట్రాక్టర్ పైప్‌లైన్‌ను రోడ్డుకు పక్కన కాకుండా రోడ్డుమధ్యలో వేస్తున్న విషయం గమనించబడింది. దీనిపై కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మల్లికార్జున్ ప్రదేశాన్ని పరిశీలించి, రోడ్డుకు కొలతలు తీసి పైప్‌లైన్ రోడ్డుమధ్యలో వేస్తే భవిష్యత్తులో డ్రెయినేజీ లైన్ కూడా అదే మార్గంలో వెళ్ళాల్సి వస్తుందని వివరించారు. అందువల్ల రోడ్డుకు పక్కన కనీసం 2 అడుగుల స్థలం విడిచి పైప్‌లైన్ వేసేలా సూచనలు ఇచ్చారు. ఈ విషయమై ఆయన స్వయంగా హెచ్‌ఎమ్‌డబ్ల్యూఎస్ ఎస్‌బి యాప్రాల్ సెక్షన్ ఏ.ఈ. మల్లికార్జున్ తో సంప్రదించి పైప్‌లైన్‌ను పక్కకు మార్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ సమస్య పరిష్కారంలో సహకరించిన కార్పొరేటర్ జితేందర్‌నాథ్ కి మరియు వాటర్ వర్క్స్ అధికారి మల్లికార్జున్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్, మహిపాల్ రెడ్డి, శివ, చందు, నిఖిల్, అర్జున్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు మార్షల్ ఆర్ట్స్ మరియు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ అవసరం



**భద్రాచలం టౌన్. సెప్టెంబర్ 20 (టి ఎన్ ఎన్ సుబ్రహ్మణ్యం ) మన వార్త ప్రతినిధి** బాలికలకు చదువుతోపాటు తనకు తాను రక్షించుకోనీ తన తోటి వారికి ఎటువంటి ఆపదలు వచ్చినా ధైర్యంతో మొక్కవోని దీక్షతో ఎదిరించి సమాజంలో సుఖంగా జీవించడానికి మార్షల్ ఆర్ట్స్ మరియు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు నేర్చుకోవడం బాలికలకు భవిష్యత్తులో మరియు కష్టకాలంలో ఎంతో ఉపయోగపడతాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పి.ఓ.ను కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఘనంగా స్వాగతం అనంతరం బాలికల ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న బాల బాలికలకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాలికల ఆత్మ రక్షణకు మహిళా సాధికారత ఆధ్వర్యంలో కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ వంటి శిక్షణలు అందించి సమాజంలో వారు కష్టకాలంలో ధైర్యంగా ముందడుగు వేయడానికి ఇటువంటి శిక్షణలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. 15 రోజులపాటు శిక్షణ తీసుకున్న బాల బాలికలు ప్రతిరోజు వాటికి సంబంధించిన మెళుకువలు సాధన చేస్తూ ఉండాలని, కష్ట సమయంలో మాత్రమే మీరు నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ విద్యకు పని కల్పించాలని అన్నారు. నేటి సమాజంలో బాల బాలికలు సుఖంగా జీవించాలంటే ఆత్మరక్షణకు ఇటువంటి విద్యలు నేర్చుకోవడం అత్యవసరమని, ఇది వారికి ధైర్యం ఆత్మవిశ్వాసం మనసులో నిండుకొని ముందడుగు వేయడానికి శక్తిని ఇస్తుందని అన్నారు. ఇటువంటి విద్యలు విపత్కర పరిస్థితిలో మాత్రమే ఇటువంటి విద్యలకు పని చెప్పాలని, ఎప్పుడు పడితే అప్పుడు ఎవరు మీద పడితే వారి మీద ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించకూడదని బాలికలకు సూచించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో చదువుతున్న బాలికల కోసం ఆత్మ రక్షణ శిక్షణ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 16 వరకు 15 రోజులపాటు కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ ఎక్స్పర్ట్ షేక్ హర్షద్ ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగిందని, బాలికలు ఎంతో శ్రద్ధతో శిక్షణలో పాల్గొని తమరక్షణకు కావలసిన నైపుణ్యాలు నేర్చుకొని మహిళల భద్రతపై అవగాహన పెంచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు సుమా ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపాల్ హావేల, అకడమిక్ కోఆర్డినేటర్ హిమజ, మహిళా సిబ్బంది కపిల భారతి, సమీరా, శ్రీలత, పర్యవేక్షకురాలు రేవతి, పూర్ణిమ, కల్పన, శరణ్య, పావని, భవాని మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పండుగ వాతావరణం...

**-ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు...**

**పెబ్బేరు. సెప్టెంబర్20 (మన వార్త ప్రతినిధి)** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయిన శనివారం పాఠశాలలో చిన్నారులు బతుకమ్మను పేర్చి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వేషధారణలో బతుకమ్మను అమర్చి తోటి విద్యార్థులతో, పాఠశాలను ఉపాధ్యాయునులతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు మున్సిపాలిటీలోని మాస్టర్ మైండ్స్ హైస్కూల్ ప్రాంగణం నందు బతుకమ్మ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ తెలంగాణ దుస్తులైన లంగావోణి, చీరలు ధరించి పండుగ శోభను తీసుకొచ్చారు. పాఠశాల ఆవరణలన్నీ బతుకమ్మ పాటలతో, నృత్యాలతో మారుమోగాయి. విద్యార్థులు గుండ్రంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ సంప్రదాయ బతుకమ్మ ఆటను ప్రదర్శించారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ కోలాటం పాటలు, బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొల్పడంతో విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెరిగిందని, ఇలాంటి వేడుకల ద్వారా పిల్లలు మన సంస్కృతికి మరింత దగ్గరవుతారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. తదనంతరం కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ,విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొత్తగా వీధి వ్యాపారుల గుర్తింపు...



**జమ్మికుంట, సెప్టెంబర్ 20( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని మెప్మా యం డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని వార్డులలో ఉన్న వీధి వ్యాపారులుగా ఉన్న వారిని గుర్తించి, వారికి లోన్ అందించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మెప్మా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగడానికి లోన్ తీసుకుని చెల్లిస్తు, వారు చిన్న షాప్ ల నుండి పెద్ద షాప్ ల వరకు ఎదగాలని ఆయన అన్నారు. మెప్మా సిబ్బంది లోన్ అందించే అవకాశం ఉన్నందున వీధి వ్యాపారులు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది జ్యోతి, మంజుల, దేవేంద్ర, విజయ, సరళ, మాలతి, అభేద భాను, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మాంటేసరి ప్రైమ్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**హసన్ పర్తి సెప్టెంబర్ 20(మనవార్త ప్రతినిధి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ లో గల ఎల్లాపూర్ లోని మాంటేసరి ప్రైమ్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా చేసుకున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మను విద్యార్థులు తయారుచేసి విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి, కోలాటం ఆడి బతుకమ్మ పాటలు పాడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జోష్ నడుంతుండం మాట్లాడుతూ. కేవలం తెలంగాణ రాష్ట్రంలో జరిగే అతిపెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ యొక్క గొప్ప సంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు. మొదలు 9 రోజులపాటు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ సీన్ జోష్, డైరెక్టర్ బైజు వర్గీస్, ప్రిన్సిపల్ శ్వేత, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముందస్తు బతుకమ్మ వేడుకలు




**జమ్మికుంట, సెప్టెంబర్ 20( మన వార్త (ప్రతినిధి):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినీలు, అధ్యాపకురాల్లు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆట, పాటలతో బతకమ్మ ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగని,తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, జీవన విధానానికి ప్రతీక బతుకమ్మ పండుగని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడ బతకమ్మ పాత్ర చాల కీలకమని, ప్రజలను చైతన్య పరిచిందన్నారు. తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో గొప్పగా జరుపుకుంటాం అని చెప్పారు. జమ్మికుంట ప్రజలకు, విద్యార్థులకు ముందస్తుగా బతకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ - ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదెలు కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవిందర్ , ఉమన్ ఎంపర్మేంట్ కన్వీనర్ డా. శ్యామల, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా. రాజేంద్రం, స్టాప్ సెక్రెటరీ డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమా కిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, మమత, డాక్టర్ సుష్మ, , డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ డీ తిరుపతి, శివకృష్ణ,రవీందర్, స్వప్న, ప్రశాంత్ ,అరుణ్ కుమార్ , రమేష్ ,సాయి,అనూష, శ్రీకాంత్, విద్యార్థినీ, విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదారాబాద్ తరలి వెళ్ళిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు




**జమ్మికుంట, సెప్టెంబర్ 20( మన వార్త (ప్రతినిధి):**
తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఇన్ సంఘం,ఫోటోటెక్ ఎడిట్ పాయింట్ వారి ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగుతున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పోకు జమ్మికుంట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ శనివారం జమ్మికుంట తరలి వెళ్ళారు. కార్యక్రమానికి వెళ్ళడానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు బస్సు సౌకర్యం కల్పించగా అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర,కార్యదర్శి బిట్ల తిరుపతి, జిల్లా కార్యదర్శి మయూరి శ్రీధర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొక్కుల దేవేందర్, శివన్న, సభ్యులు కొక్కుల శ్రీరాములు, గుండా సునీల్ వరంగల్ శీను, జోడు కుమారస్వామి,పొనగంటి విజయ్,సర్కార్,రవి, పవన్, కుమార్,విజయ్,రాకేష్,రాజు, అనిల్,రాజేందర్,రాము,ప్రేమ్, రమేష్, సంపత్ అవినాష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా పండుగలను బంగారం మైసమ్మ గుడి వద్ద జరుపుకోవాలి



**-కురుమ నగర్ కాలనీవాసులందరికీ నోముల మైసయ్య సూచన..**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 20, మనవార్త.**
కురుమ నగర్ కాలనీ ఫేస్ నె.1, 2, 3,4 5 వాసులందరూ ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు చిన్న బతుకమ్మ పండుగ అలాగే ఈ నెల 29న సోమవారం నాడు జరిగే పెద్ద బతుకమ్మ పండుగను, అలాగే వచ్చే నెల 2న గురువారము రోజున సాయంత్రం 6 గంటలకు దసరా పండుగను బంగారు మైసమ్మ గుడి వద్దకు కాలనీ వాసులంతా విచ్చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనీ, కాలనీ వ్యవస్థాపకులు, బంగారు మైసమ్మ గుడి చైర్మన్ నోముల మైసయ్య తెలియజేశారు.

# శ్రీ సాయి చైతన్య పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**చేవెళ్ల సెప్టెంబర్ 20:మన వార్త ప్రతినిధి**
చేవెళ్ల లోని శ్రీ సాయి చైతన్య ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో ప్రిన్సిపాల్ నరసింహ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు బతుకమ్మ సంబరాల్లో ఉల్లాసంగా పాల్గొన్నారు..

## రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమం



**-చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య...**

**చేవెళ్ల నియోజకవర్గం సెప్టెంబర్ 20:మన వార్త ప్రతినిధి** చేవెళ్ల నియోజకవర్గం పరిధి లోని చేవెళ్ల, నవాబుపేట్, శంకర్ పల్లి, మొయినాబాద్ మండలాలకు చెందిన లబ్దిదారులకు మంజురైనా అరవై ఐదులక్షల అరవై ఏడువేలు విలువ గల 145 చెక్కులు పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిది ద్వారా పేద వర్గాలను ఆదుకోవడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. పేద ప్రజలకు ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో, బండారి ఆగిరెడ్డి, దేవర వెంకటరెడ్డి మార్పల్లి కృష్ణారెడ్డి, సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, గడ్డం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మహేందర్ ముదిరాజ్,మందడి చంద్రారెడ్డి,మధు ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్ ఊర చెరువు ముంపుకు శాశ్వత పరిష్కారం చూపాలి



**గజ్వేల్ సెప్టెంబర్ 20 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ పట్టణంలో ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువలను మూసి వేయడం వలన పలు కాలనీలు, హాస్పిటల్స్ ముంపుకు గురవడం జరుగుతుంది.. ఈ సమస్యకు సిద్దిపేట జిల్లా కలెక్టర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శ్రీ పార్దేశ్వర దేవాలయం కాలనీవాసులకు మద్దతుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మెయిన్ రోడ్డుపై బైఠాయించి నిరసన, ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ లు మాట్లాడుతూ ఈ వరద సమస్యపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో వినతి సమర్పించిన వారం రోజులు గడుస్తున్న ఇలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వాలు ఉన్నప్పుడు చేసిన నిర్లక్ష్యం వల్లనే గజ్వేల్ పట్టణ ప్రధాన రోడ్డు మరియు పలు కాలనీలు, హాస్పిటల్స్ ముంపుకు గురికావడం జరుగుతుందన్నారు .ఈ యొక్క సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులు కాలువల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులుహో కుడిక్యాల రాములు, టెలికాం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీను, ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా నాయకులు జిల్లా రమేష్, చేప్యాల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దురి నరసింహ, పట్టణ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి ప్రసాద్, పట్టణ కార్యదర్శి చిక్కుడు ప్రసాద్, సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, ఐల మహేందర్, కొలుపుల నరేందర్, కాశమైన సందీప్, కోటే స్వామి, నిరంజన్ రెడ్డి, ఎల్ల మధు, గడియారం రాజేశ్వరి చారి, కాళ్ల సాయి, తిప్పతి నరేష్, చిక్కుడు సాయి, అభినాష్ చారి, పార్థేశ్వర కాలనీవాసులు, ఏ బి సి చిల్డ్రన్ మరియు యశస్వి ఆర్థోపెటిక్ హాస్పిటల్ యాజమాన్యం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోరపల్లి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**-బలరాం ను సన్మానించిన మండల విద్యాధికారి హేమలత..**

**జమ్మికుంట, సెప్టెంబర్ 20( మన వార్త (ప్రతినిధి):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారినీ హేమలత మాట్లాడుతూ కోరపల్లి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని,ఈ పాఠశాలలో ప్రతి పండుగలను పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో అన్ని కార్యక్రమాలు చేస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న గుడిమిల్ల బలరాం కు ఇటివల కరీంనగర్ కాలెక్టరెట్లో జరిగిన జిల్లాస్థాయి టి ఎల్ ఎమ్ మే ళాలో తెలుగు సబ్జెక్టులో తాను తయారు చేసిన తెలుగు దర్శిని తృతీయ స్థానంలో ఎంపికైనందుకు అభినంనందించారు. ఇంకాముడు ముందు జిల్లా,రాష్ట్రంలో ప్రథమ స్థానం లో నిలువాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బలరాం ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దబ్బేటా రవీందర్,ఉపాధ్యాయులు ఎస్.కుమారి, స్పందన, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇల్లందు నియోజకవర్గ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**- ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 20( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బతుకమ్మ పండుగ ఎంగిలి పూల బతుకమ్మ తో ప్రారంభమవుతున్న సందర్భంగా ఇల్లందు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బి .ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న ఆడబిడ్డలకుహృదయపూర్వక బతుకమ్మ పండుగశుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి హరిప్రియనాయక్ మాట్లాడుతూ మహిళలు ఎంతో ఇష్టంతో పూలను పేర్చి గౌరమ్మను తీర్చి కోరిన కోరికలు ఫలించాలనే నమ్మకంతో ఈ పండుగను ఎంతో పవిత్రంగా భావించి జరుపుకుంటారని మాజీఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ పేర్కొన్నారు పువ్వులను పూజించే ఈ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు బతుకమ్మలను పేర్చేందుకు ఎక్కువగా తంగేడుపూలను ఉపయోగిస్తారని, అందుకు గాను తంగేడు పువ్వును రాష్ట్ర పువ్వుగా ప్రకటించి, ఈ బతుకమ్మ ప్రాధాన్యతను, తెలంగాణ సంస్కృతి సంప్రదాయ ఆచార వ్యవహారాలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచానికి చాటి చెప్పారన్నారని, అటువంటి తెలంగాణకు ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను మన ఆడబిడ్డలు ఎంతో ఆనందోత్సవాల నడుమ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# బొడ్డెమ్మ ఊరేగింపు వేడుకలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 20( మన వార్త (ప్రతినిధి):**
బతుకమ్మ పండుగ ముందు తొమ్మిది రోజులు ఆడిన బొడ్డెమ్మ ను జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లిలో బొడ్డెమ్మ నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో మున్సిపల్ మాజీ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి పాల్గొని, గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న విజయలక్ష్మి కి మరియు ఇందులో పాల్గొన్న సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించినారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తెలంగాణ పండుగలను గొప్పగా జరుపుకుంటూ ప్రజల మహిళా సోదరీమణులు కలిసి మెలిసి ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ గొప్పగా జరుపుకుంటూ బొడ్డెమ్మ కార్యక్రమాన్ని పూలతో అలంకరించి ప్రతిరోజు ప్రసాదాలతో ఆటపాటలతో తొమ్మిది రోజులు గొప్పగా జరుపుకొని నిమజ్జనం చేస్తున్న సందర్భంగా మహిళా సోదరిమల అందరికీ శుభాకాంక్షలు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ ఎలగందుల సరూప శ్రీహరి, పిట్టల శ్వేతా రమేష్,రాధా సదానందం,నాయకులు పంజాల అజయ్,కందారపు రాజేష్, ఓజ్జా శీను, రామచంద్రం,సంపత్, అఖిల్,సునీల్,ఖలీల్ ,పట్టణ పుర ప్రముఖులు మహిళలు పాల్గొన్నారు.

# సెయింట్ ఫాయిస్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా స్టార్మ్ ఈవెంట్ కార్యక్రమం



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 20, మనవార్త.**
నాచారంలోని సెయింట్ ఫాయిస్ మహిళా డిగ్రీ కళాశాలలో స్టార్మ్ ఈవెంట్ కార్యక్రమంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 15 కళాశాలలు రిజిస్టర్ చేసుకున్నాయి. కార్యక్రమంలో 1000 మందికి పైగా వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొనగా ఇతర విద్యార్థులు 400 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారిక, అనధికారిక వర్గాలుగా విభజించబడిన వివిధ రకాల ఆకర్షణీయమైన కార్యకలాపాలు జరిగాయి. అధికారిక కార్యక్రమాలలో కామర్స్ ప్రీమియర్ లీగ్, క్లెయిమ్ అండ్ క్లైంబ్, క్రాఫ్ట్ అండ్ లాంచ్,కాంపిట్ అండ్ కాంక్వెర్ పాల్గొనగా, ఇతర కేటగిరి కార్యక్రమాలలో ఇన్సైట్ యొక్క స్నాప్ షాట్, షెర్లాక్ చేజ్, స్లైడ్ అండ్ షైన్, మరియు స్వింగ్ అండ్ స్వాగ్ల ద్వారా వినోదం మరియు ఉత్సాహాన్ని జోడించారు. ఈ సందర్భంగా పోటీలతో పాటు, అనేక స్టాల్స్ ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఉత్సాహాన్ని, వైవిధ్యాన్ని జోడించాబడ్డాయి. స్పాన్సర్లు వారి మద్దతుకు ప్రశంసల టోకెన్లతో సత్కరించబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రఖ్యాత నటుడు, హాస్యనటుడు రాకెట్ రాఘవ్ హాజరయ్యారు. రాకెట్ రాఘవ రాకతో విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని జోడించింది. తన ప్రత్యేకమైన హాస్యం, అద్భుతమైన ప్రదర్శనలతో విద్యార్థులలో ఉత్తేజాన్ని పెంచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.